


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు



ఐ ఫోన్ తయారీకి గేట్ వేగా కుప్పం

9

## • వందే భారతం!



ఉత్తరప్రదేశ్‌లోని సొంత నియోజకవర్గం వారణాసి పర్యటనలోవున్న ప్రధాని నరేంద్రమోదీ.. శనివారం నాలుగు వందేభారత్ రైళ్లను ప్రారంభించారు. వందేభారత్, నమో భారత్ అనేవి.. భారతీయ రైల్వేకు కొత్తతరంగా మోదీ అభివర్ణించారు.

## • జనం'జయం!!



జనంతో.. జనంలో.. జనంమధ్యనుండే ముఖ్యమంత్రి ఎవరన్న ప్రశ్నవస్తే.. ఠక్కున చంద్రబాబు పేరే చెప్పాలి. పార్టీ వ్యవహారాలపై శనివారం మంగళగిరి కేంద్ర కార్యాలయానికి వచ్చిన సందర్భంలోనూ జనంనుంచి వినతులు స్వీకరిస్తున్న దృశ్యం.

## • మహదానందం!!!



బీసీలంటేనే టీడీపీ. టీడీపీ అంటేనే బీసీలు. అందుకే -శ్రీకృష్ణ మహాభక్తుడు కనకదాస 538వ జయంతిని రాష్ట్ర పండువగా శ్రీకారం చుట్టి.. కళ్యాణదుర్గంలో విగ్రహావిష్కరణతో కురుబ వర్గానికి మహదానందాన్ని పంచిన మంత్రి నారా లోకేష్



రాష్ట్రాలు బలోపేతమైతేనే

## దేశాభివృద్ధి సాధ్యం!

- ప్రభుత్వాల కొనసాగింపుతోనే రాష్ట్రాల అభివృద్ధి
- డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్‌వల్లే ఏపీకి భారీ పెట్టుబడులు
- అవినీతిరహిత, కమిట్‌మెంట్ లీడర్‌షిప్ వల్లే బీహార్ అభివృద్ధి
- బీహార్ పారిశ్రామికవేత్తలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ భేటీల్లో మంత్రి నారా లోకేష్

6

# అన్నిరంగాల్లో రాష్ట్రాభివృద్ధి

- సత్సంకల్పంతో అడుగులు ముందుకేస్తున్నాం
- పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం పూర్తి సహకారం
- 'కుప్పం'లో 7 పరిశ్రమలకు సీఎం వర్చువల్ శంకుస్థాపన
- రూ.2,203 కోట్లతో ఏర్పాటుకానున్న పరిశ్రమలు,
- 22,330 మందికి ఉద్యోగాలు, ఉపాధికి అవకాశం
- త్వరలో రూ.6,339 కోట్లతో మరో 8 సంస్థలు
- ముందస్తుగా ప్రకటించిన సీఎం చంద్రబాబు నాయుడు



2

అన్నిరంగాల్లోనూ రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అందుకు అనుగుణంగా పెట్టుబడుల్ని ఆకర్షించేందుకు, పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కృషి చేస్తోంది. చిత్తూరు జిల్లాలో వెనుకబడిన కుప్పం నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దే ప్రయత్నం ఇందులో భాగమే అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. శనివారం అమరావతినుంచి వర్చువల్ విధానంలో కుప్పంలో 7 పరిశ్రమలకు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. హిందాల్కో, శ్రీజా డైరీ, ఏస్ ఇంటర్నేషనల్, ఎస్వీఎఫ్ సోయా, మదర్ డైరీ, ఇ-రాయస్ ఈవీ, అలీప్ పరిశ్రమలు కుప్పంలో రూ.2,203 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. తద్వారా 22,330 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఈ ఏడు సంస్థలకు 241 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. కార్యక్రమంలో భాగంగా స్థానికులు, సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు ఆన్‌లైన్‌లోనే ముచ్చటించారు.

# నిబద్ధతతో ప్రజాసేవ

- ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టండి
- అర్జీల స్వీకరణకు వారంలో ఒకరోజు ప్రజావేదిక
- ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి ప్రజావేదికకు హాజరవ్వాలి
- పింఛన్ల పంపిణీకి విధిగా హాజరవ్వండి
- ఫేక్ ప్రచారాలపట్ల నాయకులు అప్రమత్తంగా ఉండాలి
- పార్టీ కార్యాలయ విభాగాల సమీక్షలో చంద్రబాబు దిశానిర్దేశం

నిబద్ధతతో ప్రజాసేవ సాగిస్తేనే -పార్టీని పదికాలాలు ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని తెలుగుదేశం జాతీయాధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరికీ చేరేలా పార్టీ నేతలు సమన్వయం చేసుకోవాలని సూచించారు. మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లోని పార్టీ కార్యాలయ విభాగాలతో సీఎం చంద్రబాబు శనివారం సమీక్ష నిర్వహించారు. పార్టీ కార్యకలాపాలు, ప్రజా సమస్యల పరిష్కారం, నాయకుల బాధ్యతలపై ముఖ్యమంత్రి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

3

ఎర్రచందనం దుంగలకు

## లైవ్ ట్రాకింగ్



- ప్రతి దుంగకు ప్రత్యేక బార్ కోడింగ్
- అటవీ అధికారులకు పవన్‌కళ్యాణ్ ఆదేశం
- మామొడూరు అటవీ ప్రాంతం సందర్శన

- వివరాలు 8 లో..



## కురుబలను గుండెల్లో పెట్టుకుంటా

- గుడికట్ల పూజారులకు గౌరవవేతనం అందిస్తాం
- భైరవానితిప్ప ప్రాజెక్టును మేమే పూర్తిచేస్తాం
- తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు రాజకీయ స్వాతంత్ర్యం
- కేంద్రంతో మాట్లాడి ఆర్‌డీటీ లైసెన్సు పునరుద్ధరించాం
- భక్త కనకదాస జయంతి సభలో మంత్రి నారా లోకేష్

5



మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో బాపట్ల ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్రవర్మ కుమారుడు రాకేష్‌వర్మ వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు చెబుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.

చైతన్యరథం

# అన్నిరంగాల్లో రాష్ట్రాభివృద్ధి

- సత్సంకల్పంతో అడుగులు ముందుకేస్తున్నాం
- పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం పూర్తి సహకారం
- 'కుప్పం'లో 7 పరిశ్రమలకు సీఎం వర్చువల్ శంకుస్థాపన
- రూ.2,203 కోట్లతో ఏర్పాటుకానున్న పరిశ్రమలు,
- 22,330 మందికి ఉద్యోగాలు, ఉపాధికి అవకాశం
- త్వరలో రూ.6,339 కోట్లతో మరో 8 సంస్థలు
- ముందస్తుగా ప్రకటించిన సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి (చైతన్య రథం): అన్నిరంగాల్లోనూ రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా పెట్టుబడుల్ని ఆకర్షించేందుకు, పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అలాగే చిత్తూరు జిల్లాలో వెనుకబడిన కుప్పం నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతామని అన్నారు. అమరావతినుంచి వర్చువల్ విధానంలో కుప్పంలో 7 పరిశ్రమలకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. హిందాల్కో, శ్రీజా డైరీ, ఏస్ ఇంటర్నేషనల్, ఎస్వీఎఫ్ సోయా, మదర్ డైరీ, ఇ-రాయస్ ఈవీ, అలీప్ పరిశ్రమలు కుప్పంలో రూ.2,203 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. తద్వారా 22,330 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఈ ఏడు సంస్థలకు 241 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. పరిశ్రమల శంకుస్థాపన సందర్భంగా స్థానిక ప్రజలు, పలు సంస్థల ప్రతినిధులతో ఆన్‌లైన్ ద్వారా ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తున్నామని, తన అధ్యక్షతన జరుగుతున్న రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన ఆమోదం ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలో కుప్పం నియోజకవర్గానికి రూ.6,339 కోట్ల పెట్టుబడితో మరో 8 సంస్థలు రాబోతున్నాయని, వీటిరాకతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 43 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రాయలసీమ జిల్లాల్లో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఏరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేయబోతున్నట్టు సీఎం చెప్పారు. స్థానికంగా ఉన్న యువతకు స్కిల్ డెవలప్మెంట్ కల్పించేలా హిందాల్కో సంస్థ యూనిట్‌ను ఏర్పాటు చేయనుందని సీఎం తెలిపారు. రూ.586 కోట్లతో శిక్షణా టెక్నికల్ శిక్షణా కేంద్రాన్ని హిందాల్కో నెలకొల్పనుంది. రూ.290 కోట్ల వ్యయంతో సమీకృత డెయిరీ, పశు మేత ప్లాంట్‌ను శ్రీజా డెయిరీ సంస్థ ఏర్పాటు చేయనుందని.. తద్వారా స్థానిక మహిళలకు, పాడి రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. డెయిరీ ప్రోటీన్ తయారీ కోసం ఏస్ ఇంటర్నేషనల్ రూ.525 కోట్ల పెట్టుబడిని పెట్టనుందని వెల్లడించారు. ఇక స్థానికంగా 2 లక్షలమంది రైతులకు ప్రయోజనం కల్పించేలా ఎస్వీఎఫ్ సోయా సంస్థ రూ.373 కోట్ల వ్యయంతో ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. పండ్లు ఉత్పత్తి చేస్తున్న రైతులకు ప్రయోజనం కల్పించేందుకు మదర్ డైరీ సంస్థ రూ.260 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. జ్యూస్, జామ్, పల్ప్ యూనిట్‌ను మదర్ డైరీ ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. ఎలక్ట్రిక్ ఆటోలు, ద్విచక్ర వాహనాలు తయారీ సంస్థ ఇ-రాయస్ ఈవీ అడ్వాన్స్ ఎలక్ట్రిక్ వెహికిల్ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేస్తోందని.. రూ.200 కోట్లతో ప్లాంట్ ప్రారంభం కానుందని తెలిపారు. గ్రీన్ మొబిలిటికి కేంద్రంగా కుప్పం మారుతుందన్నారు. స్వయం సహాయ సంఘాలకు చెందిన మహిళా పారిశ్రామికవేత్తలకు ఉపకరించేలా రూ.27 కోట్లతో పారిశ్రామిక పార్కును అలీప్ సంస్థ ఏర్పాటు చేయనుందన్నారు. 40 వేల చదరపు అడగుల విస్తీర్ణంలో నిర్మించే ఈ మహిళా శక్తి భవన్‌లో 4 వేలమంది మహిళలకు ఉపాధి, శిక్షణ అవకాశాలు కలుగుతాయని అన్నారు.

### మంచి పబ్లిక్ పాలసీలు చరిత్రను తిరగరాస్తాయి

కుప్పం నియోజకవర్గానికి చెందిన ప్రజలతో సీఎం మాట్లాడుతూ "ప్రతి మహిళ, ప్రతి యువత ఒక పారిశ్రామికవేత్త కావాలి. పిల్లలకు ఎంత ఆస్తి ఇచ్చారన్నది ముఖ్యం కాదు. ఉన్నత విద్య ద్వారానే ప్రయోజకత్వం వస్తుంది. ఈ ఏడాదిలో డ్వాక్రా, మెప్మా సంఘాలనుంచి లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. వన్ ఫ్యామిలి -వన్ ఎంటర్‌ప్రెన్యూర్, వన్ ఫ్యామిలీ-వన్ ఏఐ నిపుణులు అనే పాలసీలు చరిత్రను తిరగరాస్తాయి. ప్రతి పరిశ్రమా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవాలి. 100 శాతం సౌర విద్యుత్ వినియోగించుకునే నియోజకవర్గంగా కుప్పాన్ని తయారు చేస్తున్నాం. తమిళనాడు, కర్ణాటకలకు అనుసంధానంగా ఉన్న కుప్పానికి అభివృద్ధి అవకాశాలు ఉన్నాయి. కుప్పం నుంచి వివిధ ప్రాంతాలను అనుసంధానం చేసేలా రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం. ఎయిర్ కనెక్టివిటీ పెంచుతాం. అలాగే బ్యాటరీ టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, లాజిస్టిక్స్, ఫుట్ వేర్, ఇన్నోవేషన్ హబ్‌గా కుప్పం రూపుదిద్దుకోనుంది. పబ్లిక్ పాలసీలతో చరిత్రను తిరగరాయవచ్చు. స్థానిక ఉత్పత్తులను.. స్థానికంగా ఉన్న వనరులను వినియోగించుకునే అవకాశాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

### సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

"కూటమి ప్రభుత్వం సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్‌ను అమలు చేశాం. ప్రజల జీవన ప్రమాణాలను పెంచాం. రైతులంతా ప్రకృతి వ్యవసాయంవైపు దృష్టి సారించాలి. హంద్రీ నీవా ద్వారా నీటిని కుప్పంవరకు తీసుకువచ్చి అందరి కలను నిజం చేసి చూపించాం. భవిష్యత్‌లో కుప్పానికి తాగు, సాగు నీటి సమస్య ఉండదు. మనం తీసుకునే ఆహారం, ఆలోచన విధానంపైనే మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. ఇప్పటికే టాటా సంజీవని ద్వారా 57,545 ఆరోగ్య సేవలు అందించాం. కుప్పం పరిధిలో 400 ఈ-సైకిళ్లను స్వయం సహాయ సంఘాలకు చెందిన సభ్యులకు ఇచ్చాం. స్వర్ణ కుప్పం సాధనలో భాగంగా చెత్త సేకరణకు 130కి పైగా ఎలక్ట్రిక్ సీఎన్జీ ఆటోలు వినియోగంలోకి తెచ్చాం. కుప్పం సెంట్రల్ పార్క్, వచ్చే ఏడాదిలో డీకే పల్లి పార్క్, మోడల్ బస్ స్టేషన్, ఎన్టీఆర్ స్పోర్ట్ కాంప్లెక్స్ సిద్ధం అవుతాయి. వచ్చే ఏడాది మార్చి కల్లా రాష్ట్రంలోనే తొలి జీరో-ల్యాండ్‌ఫిల్ నియోజకవర్గంగా కుప్పం నిలుస్తుంది. సింగిల్-యూజ్ ప్లాస్టిక్ నిషేధించాం. నెట్-జీరోనే లక్ష్యంగా ముందుకెళు_న్నామని" సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### స్థానికులతో ముఖ్యమంత్రి ముఖాముఖి

అతకుముందు కుప్పం స్థానిక రైతులు, ప్రజలతో ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా మాట్లాడారు. పరిశ్రమలు స్థాపించడం ద్వారా తమకు ఉపాధి కల్పించినందుకు ముఖ్యమంత్రికి కుప్పంవాసులు ధన్యవాదాలు తెలిపారు. కుప్పానికి ఈ స్థాయిలో పరిశ్రమలు వస్తాయని కలలో కూడా అనుకోలేదని, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల రాకతో తమ ఉత్పత్తులను స్థానికంగా విక్రయించే అవకాశం లభిస్తుందని ముఖ్యమంత్రికి రైతులు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర పండువగా కనకదాస జయంతి

### సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నివాళి



అమరావతి (చైతన్య రథం): కుల వివక్షను తన పాటతో ప్రక్షాళన చేసిన కురుబ సామాజికవర్గ ఆరాధ్యుడు భక్త కనకదాస జయంత్రి సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లు ఎక్స్‌వేదికగా నివాళి ప్రకటించారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో కనకదాస చిత్రపటానికి పూల మాల వేసి చంద్రబాబు నివాళి అర్పించారు. ఈ సందర్భంలో సీఎం చంద్రబాబు ట్వీట్‌పెడుతూ.. తెలుగు, కన్నడ ప్రజలకు... ముఖ్యంగా కురుబ సామాజికవర్గానికి ఆరాధ్యుడు భక్త కనకదాసు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా తన రచనలు, కీర్తనల ద్వారా సమాజంలో నెలకొన్న కుల వివక్షను రూపుమాపేందుకు కృషి చేసిన కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా జరుపు కుంటున్న వేళ ఆ మహనీయుని సాహిత్య, సంగీత, సామాజిక సేవలను స్మరించుకుందాం.

### సమాజ చైతన్యానికి కృషి: లోకేష్

భక్త కనకదాస జయంతి సందర్భంగా ఐటీ మంత్రి లోకేష్ కనకదాస త్యాగనిరతిని కొనియాడారు. సామాజిక తత్వవేత్తగా, స్వర కర్తగా భక్త కనకదాస సమాజ చైతన్యానికి ఎంతో కృషిచేశారన్నారు. తన కీర్తనలు, రచనలతో ఆధ్యాత్మికవిలువలు పెంపొందించారు. ఆమహనీయుని జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. కల్యాణదుర్గంలో రాష్ట్రస్థాయి భక్త కనకదాస జయంతిలో పాల్గొనడం, భక్త కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నాను" మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## మీ కమిట్‌మెంట్‌కు హ్యాట్సాఫ్

### బోధనా విధానంపై స్కూల్ టీచర్‌కు లోకేష్ ప్రశంస

అమరావతి (చైతన్య రథం): పిల్లల తలరాత మార్చే విద్యను అందిస్తూ, అందమైన అక్షరాలు పొందికగా రాయడం నేర్పిస్తూ, ఆదర్శంగా నిలుస్తున్న పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు మెయిన్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న షేక్ ఫిరోజ్ భాషాను హృదయపూర్వకంగా అభినందిస్తున్నట్టు ఐటీ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికపై ట్వీట్ పెడుతూ.. "ప్రతిరోజూ ఉదయం ముందుగా స్కూలుకు వెళ్లి, సాయంత్రం అదనపుసమయం స్కూలులోనే ఉంటూ విద్యార్థులకు క్లాసులు తీసుకునే మీ కమిట్మెంట్‌కు హ్యాట్సాఫ్. మీరు పిల్లలకు నేర్పిన తెలుగు, ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ డిజిటల్ ప్రింటింగ్‌లా అందంగా ఉంది. పిల్లలకు వివిధ సబ్జెక్టుల్లో ఉన్న భయాలను పోగొట్టేందుకు, వారిలో ఒకరిగా కలిసిపోతూ ఆటపాటలతో విద్యాబోధన చేస్తున్న షేక్ ఫిరోజ్ భాషా ఎంతో మందికి స్ఫూర్తిగానిలుస్తున్నారు. స్కూల్లో ప్రస్తుతం 200మంది పిల్లలు చదువుతుండడం గొప్పవిషయం. ఇదే ప్రభుత్వ పాఠశాలల్లో నేను కోరుకుంటున్న మార్పు. భావి భారత పౌరులను తీర్చిదిద్దేందుకు తన శక్తి మేర కృషి చేస్తున్న షేక్ ఫిరోజ్ బాషాకు, సహకరిస్తున్న తోటి టీచర్లు, సిబ్బందికి ధన్యవాదాలు" అని పేర్కొన్నారు.

చైతన్యరథం

# నిబద్ధతతో ప్రజాసేవ

- ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టండి
- అర్జీల స్వీకరణకు వారంలో ఒకరోజు ప్రజావేదిక
- ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి ప్రజావేదికకు హాజరవ్వాలి
- పింఛన్ల పంపిణీకి విధిగా హాజరవ్వండి
- ఫేక్ ప్రచారాలపట్ల నాయకులు అప్రమత్తంగా ఉండాలి
- పార్టీ కార్యాలయ విభాగాల సమీక్షలో చంద్రబాబు దిశానిర్దేశం

మంగళగిరి (చైతన్య రథం): ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరికీ చేరేలా పార్టీ నేతలు సమన్వయం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లోని పార్టీ కార్యాలయ విభాగాలతో శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో కీలక సూచనలు చేశారు. పార్టీ కార్యకలాపాలు, ప్రజా సమస్యల పరిష్కారం, నాయకుల బాధ్యతలపై ముఖ్యమంత్రి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పేదల సేవలో భాగంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంతోపాటు కార్యకర్తల బీమా, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లోనూ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు. పార్టీ కార్యకర్తల బీమాకు సంబంధించిన లెటర్లు ఇంకా అందించని వారి వివరాలను సేకరించి తనకు అందజేయాలన్నారు.

"పేదలకు సేవలో" కార్యక్రమానికి క్రమం తప్పకుండా తాను హాజరవుతున్నానని, నాయకులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ప్రజాసేవలో నేతలు నిబద్ధతతో వ్యవహరించాలని, ప్రభుత్వ కార్యక్రమాలకు నాయకులు తప్పనిసరిగా హాజరై ఫీల్డ్‌లో ఉండాలని స్పష్టం చేస్తూ, ప్రజల్లోకి ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లాలని గుర్తుచేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. నిన్న రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమానికి అనూహ్య స్పందన, విశేష ఆదరణ లభించడంపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రతి నాయకుడు ప్రత్యేక సమయం కేటాయించాలని కోరారు. ఇకనుండి ప్రతి ప్రజాప్రతినిధి వారంలో ఒకరోజు ఖచ్చితంగా ప్రజావేదిక నిర్వహించి ప్రజల నుంచి ప్రత్యక్షంగా అర్జీలు స్వీకరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాకు



నియమించిన ఇంఛార్జి మంత్రులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్న గ్రీవెన్స్ వివరాలను తెప్పించుకొని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలని, నియోజకవర్గస్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లాస్థాయిలో, అక్కడా పరిష్కారం చూపకపోతే రాష్ట్రస్థాయిలో పరిష్కారం చూపించే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని గుర్తు చేశారు. పార్టీ నేతలు జవాబుదారీతనంతో వ్యవహరిస్తే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం రెట్టింపు అవుతుందని అన్నారు.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న పార్టీ శ్రేణులను పక్కనబెట్టి కొత్తగా వైసీపీ నుండి వచ్చిన వారికి కొందరు ఎమ్మెల్యేలు ప్రాధాన్యత ఇస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని, క్షేత్రస్థాయినుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుంటున్నానని, సీనియర్లను, పార్టీ శ్రేణులను పక్కనబెట్టి కొత్తగా బయటనుంచి వచ్చిన వారికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం సరికాదన్నారు. ఎమ్మెల్యేలకు నచ్చిన కార్యకర్తలే కాకుండా పార్టీలోని సీనియర్లను కూడా కలుపుకొని పోవాలని సూచించారు. ప్రతి రోజు కార్యాచరణను అమలుచేసి, వారానికోసారి విశ్లేషించి, నెలకోసారి సమీక్షించి, ప్రజల అభిప్రాయాన్ని బట్టి నిర్ణయాలు తీసుకుంటున్నానని, ప్రతిఒక్కరి పనితీరుకు సంబంధించిన సమాచారం తనవద్ద ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు.

వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు సూచించారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణంవల్ల పేదలకు నాణ్యమైన వైద్యం అందడంతోపాటు పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందన్నారు. శరవేగంగా మెడికల్ కాలేజీలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే అసత్యాలతో అడ్డుకునేందుకు వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొంథా తుఫాను సమయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు, ప్రజలకు అండగా నిలబడితే జగన్మోహన్‌రెడ్డి విషం చిమ్ముతున్నాడన్నారు.

క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం గ్రామ, వార్డుస్థాయిలో పార్టీ శ్రేణులను చైతన్యం చేయడంపై నాయకులు దృష్టి సారించాలని కోరారు. కూటమి నాయకులతో సమన్వయం, పార్టీలో క్రమశిక్షణ, సేవా దృక్పథంతో వ్యవహరించడం ద్వారా ప్రజల్లో పార్టీపై నమ్మకాన్ని మరింత బలపరచాలని సూచించారు. కూటమిలోని పార్టీలతో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అదేవిధంగా ట్రస్ట్ బోర్డ్ కమిటీలను కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. సమీక్షలో పార్టీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయానికి వెళ్లారు. సమస్యలపై బాధిత వర్గాలు అందించిన అర్జీలను స్వీకరించారు. ప్రతి ఒక్కరి దగ్గరకెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ వారి కష్టాలు విన్నారు. ఇబ్బందులు పడుతోన్న తమను ఆదుకోవాలని పలువురు దివ్యాంగులు అభ్యర్థించగా వారికి భరోసా కల్పించారు. పలువురు నేతలు నామినేటెడ్ పదవుల్లో తమకు స్థానం కల్పించాలని కోరారు. అనంతరం పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు.. సీఎం చంద్రబాబుతో సెల్ఫీలు తీసుకున్నారు.











## క్వాంటమ్ సిద్ధమైంది షిప్‌మెంటే తరువాత..

**మీడియా చిట్‌చాట్‌లో సీఎం చంద్రబాబునాయుడు**


అమరావతి (చైతన్య రథం): విశాఖలో 14, 15 తేదీల్లో నిర్వహించనున్న సీఐఐ సదస్సు ఈసారి నిర్మాణాత్మకంగా జరగనుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఇందులో ప్రజంటేషన్, ఎగ్జిబిషన్, ఎగ్జిక్యూషన్ ఒప్పందాలు జరుగుతాయన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. "పెట్టుబడుల సాధనలో లోకేశ్ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. క్వాంటమ్ కంప్యూటర్ సిద్ధమైంది.. షిప్‌మెంటే మిగిలింది. గడువులోపే ఇది అమరావతికి వచ్చేలా చర్యలుతీసుకుంటాం" అన్నారు. "అవినీతి నిర్మూలనకు సమగ్ర చర్యలు చేపడుతున్నాం. పెండింగ్‌లోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఆదేశాలిచ్చాం. గతప్రభుత్వ నిర్వాకం వల్ల రెవెన్యూ అంశాలు సంక్లిష్టంగా మారాయి. 22ఏ నిషేధిత జాబితా భూములపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. ఎమ్మెల్యేలు విధిగా ప్రజా దర్బార్ నిర్వహించాల్సిందే. లోకేశ్ ఆదేశాలతో ఎమ్మెల్యేల్లో కదలికవచ్చి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారమయ్యేలా వ్యవస్థ ఏర్పాటే మా లక్ష్యం" అన్నారు.

### అమరావతి బ్రాండ్ ఇమేజ్ పెరిగింది

"అమరావతి బ్రాండ్ ఇమేజ్ పెరిగింది. హైదరాబాద్ స్థాయిలో ఇక్కడ భారీ ఈవెంట్లు జరుగుతున్నాయి. ప్రభుత్వం కూడా భారీ ఈవెంట్లను ప్రోత్సహిస్తోంది. తమన్ మ్యూజికల్ నైట్, విజయవాడ ఉత్సవ్, ఇళయరాజా మ్యూజికల్ నైట్‌వంటివి ప్రత్యేక గుర్తింపు తెస్తున్నాయి. ఓవైపు భారీ ఈవెంట్లు, మరోవైపు భారీ పెట్టుబడులతో ఏపీ దూసుకెళ్తోంది. నాయుడుపేటలో తెలంగాణకు చెందిన ప్రీమియర్ ఎనర్జీస్ పెట్టుబడులు శుభ పరిణామం. పార్టీ కమిటీలు వీలైనన్నీ నెలాఖరులోగా పూర్తి చేస్తాం. పార్లమెంటు కమిటీలపై కసరత్తు ముమ్మరంగా సాగుతోంది. పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్తాం" అని చంద్రబాబు తెలిపారు.



# ఉత్సాహంగా.. ఉల్లాసంగా..



- కళ్యాణదుర్గంలో భక్త కనకదాస జయంత్యోత్సవాల్లో లోకేష్
- 9 అడుగుల భక్త కనకదాస కాంస్య ఆగ్రహం ఆవిష్కరణ
- వేలాదిగా మహిళలు, స్థానిక ప్రజలతో కలిసి లోకేష్ ర్యాలీ

కళ్యాణదుర్గం (చైతన్య రథం): అనంతపురంజిల్లా కళ్యాణదుర్గం పట్టణంలో సామాజిక తత్వవేత్త, స్వరకర్త, కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాస 538వ జయంతి రాష్ట్ర ఉత్సవాల్లో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణ, హిందూపురం రోడ్డు, బైపాస్ సర్కిల్‌లో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నేతృత్వంలో ఏర్పాటుచేసిన 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. బైపాస్ సర్కిల్‌కు శ్రీ భక్త కనకదాస సర్కిల్‌గా నామకరణం చేశారు. అంతకుముందు బైపాస్ సర్కిల్‌కు వేలాది మంది మహిళలు, స్థానిక ప్రజలతో కలిసి మంత్రి నారా లోకేష్ ర్యాలీగా వెళ్లారు. కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, ఎస్ సవిత, ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీ నారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకట శివుడు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, కందికుంట వెంకట ప్రసాద్, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భక్త కనకదాస వేడుకల్లో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.









చైతన్యరథం

# కురుబలను గుండెల్లో పెట్టుకుంటా

- గుడికట్ల పూజారులకు గౌరవవేతనం అందిస్తాం
- భైరవానితిప్ప ప్రాజెక్టును మేమే పూర్తిచేస్తాం
- తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు రాజకీయ స్వాతంత్ర్యం
- కేంద్రంతో మాట్లాడి ఆర్‌డీటీ లైసెన్సు పునరుద్ధరించాం
- భక్త కనకదాస జయంతి సభలో మంత్రి నారా లోకేష్



కళ్యాణదుర్గం (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన కురుబ సోదరులను మరువం. గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. కళ్యాణదుర్గంలో భక్త కనకదాస 538వ జయంతి సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్త కనకదాస విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ... "తెలుగుదేశం అంటేనే బీసీల పార్టీ. పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలు అన్ని విధాలుగా టీడీపీకి అండగా నిలిచారు. ఇప్పుడు మేము బీసీలను బలోపేతం చేయడానికి అన్నివిధాలుగా కృషిచేస్తున్నాం. ఈ రోజు చాలా మంచి రోజు. మహా భక్తుడు కనకదాస జయంతి. ఈ సందర్భంగా భక్త కనకదాస విగ్రహావిష్కరణ చేయడం, కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం నా జీవితంలో మార్చిపోలేని రోజు. ఒకే రోజు మూడు పండుగలను కురుబ సోదరులతో కలిసి జరుపుకోవడం నా అదృష్టం. కనకదాస గొప్ప పాటలతో శ్రీకృష్ణుడుని తనవైపునకు తిప్పుకున్నారు. ప్రజల్లో దైవభక్తిని పెంచారు, చైతన్యం తీసుకొచ్చారు. ఆయన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారు. చిన్నతనంలో బాగా చదువుకున్నారు. సైన్యంలో చేరి యుద్ధాల్లో పాల్గొన్నారు. ఆయన జీవితాన్ని భక్తికి, ప్రజలకు అంకితం చేశారు. ఒక రోజు కనకదాస ఆయన గురువు నీకు మోక్షం పొందాలని లేదా అని అడిగారు. అప్పుడు కనకదాసు అహంకారం అనేది పోతే మోక్షం వస్తుంది అని చెప్పిన గొప్పవ్యక్తి ఆయన. కనకదాసు జీవితం మనకు స్ఫూర్తి. ఆయన చూపిన మార్గంలో సమాజం నడవాలి" అని లోకేష్ పిలుపునిచ్చారు.

## భైరవానితిప్ప ప్రాజెక్టును పూర్తిచేస్తాం

"భైరవతిప్ప ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది టీడీపీ, పూర్తిచేసేదీ టీడీపీనే. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. కరువుసీమలో కార్ల పంట పండించిన చరిత్ర టీడీపీది. నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించేందుకు ఇప్పుడు పరిశ్రమలు తెస్తున్నాం. జిల్లాలో హార్టికల్చర్‌కు సాయం అందిస్తాం. తలసరి ఆదాయంలో 5వ స్థానంలో ఉన్న జిల్లాను 3వ స్థానంలోకి తీసుకొస్తాం. దశాబ్దాలుగా మన జిల్లాలో ఆర్‌డీటీ సంస్థ అనేక సేవలు అందిస్తోంది. హాస్పటల్స్, పాఠశాలలు, స్వయం ఉపాధిపరంగా సేవలు చేస్తున్నారు. వారి లైసెన్సు పునరద్ధరణ ఆలస్యమైంది. నేను బాధ్యత తీసుకుని కేంద్రంతో మాట్లాడి ఈ రోజు లైసెన్సును పునరుద్ధరించాం. ఇకపై వారి కార్యక్రమాలను ముందుకు తీసుకెళతాం. బీసీ సోదరులు ఒక విషయాన్ని ఆలోచించాలి. టీడీపీ వల్లే బీసీలకు రాజకీయ స్వాతంత్ర్యంవచ్చింది. 3,132 కి.మీ.లు పాదయాత్ర చేసినప్పుడు ఉపకులాలను కలిశా. మీ సమస్యలను నేరుగా తెలుసుకున్నా, ఆ సమస్యలను పరిష్కరించే వరకు నిద్రపోను. ఫైర్ బ్రాండ్ మంత్రి సవితమ్మ మీకున్నారు. చెప్పిన పని అయ్యేవరకు ఆమె వదిలిపెట్టరు. బీసీ సంక్షేమ మంత్రిగా ఆమెకు కూడా బాధ్యత ఉంది. ఇచ్చిన హామీలను మనం నిలబెట్టుకోవాలి. ఎంపీ పార్థసారథి కేంద్రంతో పోరాడుతున్నారు. నిధులు తెచ్చేందుకు కష్టపడుతున్నారు. కేంద్రంనుంచి రావాల్సిన సంక్షేమ పథకాలతో కురుబలకు అనుసంధానం చేసి ముందుకు తీసుకెళ్లండి" అని లోకేష్ సూచించారు.

## అనంతపురం జిల్లాకు రుణపడి ఉంటాం

"ఉమ్మడి అనంతపురం జిల్లాకు మా కుటుంబం రుణపడి ఉంటుంది. ఎన్టీఆర్‌ను 3సార్లు శాసనసభకు పంపించింది. నా మామ నందమూరి హరికృష్ణను ఒకసారి గెలిపించారు. మరొక మామ బాలకృష్ణను మూడుసార్లు గెలిపించి శాసనసభకు పంపిన గొప్పనేల అనంతపురం. ఈ నేలకు మేము ఎంతచేసినా తక్కువే. మా జీవితాంతం మీకు రుణపడి ఉంటాం. అనంతపురం అంటే టీడీపీ, టీడీపీ అంటేనే అనంతపురం. టీడీపీని కురుబలు గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటూ వస్తున్నారు. కురుబలకు రాజకీయంగా, ఆర్థికంగా స్వాతంత్యం వచ్చింది టీడీపీతోనే. కురుబ సోదరులు మొదటి నుండీ తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నారు. ఎన్టీఆర్ దగ్గరనుంచి చంద్రబాబువరకు కురుబలు అంటే ప్రత్యేక ప్రేమ. కురుబలను ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేసింది టీడీపీ. 2014నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వం కురుబ సామాజికవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. కురుబ కార్పొరేషన్‌ను టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కురుబ కమ్యూనిటీకి వివిధ సంక్షేమ కార్యక్రమాల కోసం రూ.300 కోట్లు ఖర్చు చేసింది. గొర్రెల కొనుగోలుకు సబ్సిడీ రుణాలు, బీమా కూడా ఇచ్చాం. 50శాతం సబ్సిడీతో 4 లక్షల వరకు రుణసౌకర్యం కల్పించాం. కురుబ కమ్యూనిటీ భవనాలు నిర్మించాం. కురుబ సామాజిక వర్గాన్ని రాజకీయంగా టీడీపీ ప్రోత్సహించింది. ఎస్.రామచంద్ర రెడ్డి 14 శాఖలతో మంత్రిగా, ఎంపీగా పనిచేశారు. బీకే పార్థసారథి ఎంపీగా, ఎమ్మెల్యేగా,జడ్పి ఛైర్మన్‌గా పనిచేశారు.సవిత గతంలో కురుబ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పనిచేసి, నేడు మంత్రిగా పనిచేస్తున్నారు. కురుబ సాధికార రాష్ట్ర సభ్యుడు బస్తిపాటి నాగరాజు ఇప్పుడు కర్నూలు ఎంపీ. అనంతపురం మున్సిపల్ వైస్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, కర్నూలు జెడ్పీ ఛైర్మన్ బత్తిన వెంకటరాముడు కురుబ సామాజికవర్గానికి చెందిన వారు. చాలామందికి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పదవులు కూడా లభించాయి" అని లోకేష్ స్పష్టం చేశారు.

## వైసీపీ హయాంలో చీకటిరాజ్యం

"2019నుంచి 2024 వరకు చీకటి రాజ్యం చూశాం. మన బిడ్డలపై పెట్రోలు పోసి తగుల బెట్టారు. బీసీ సోదరుల్లో తిరుగుబాటు వచ్చింది. 94శాతం సీట్లతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు. పాదయాత్రలో కురుబ సోదరులు కనకదాసు జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నన్ను కోరారు. వారి కోరిక మేరకు ఈరోజు అధికారికంగా కనకదాసు జయంతిని నిర్వహిస్తున్నాం. బెర్రప్ప పేరుతో గుడులను టీటీడీ సహకారంతో కట్టిస్తాం. పూజారులకు త్వరలోనే గౌరవవేతనం అందజేస్తాం. గతంలో కురుబ సోదరులకోసం అనేక కమ్యూనిటీ భవనాలు ప్రారంభించాం. అసంపూర్తిగా నిలిచి పోయిన కురుబ భవనాలను వచ్చే 12నెలల్లో పూర్తిచేస్తాం. ఆదరణ పథకం కింద పనిముట్లు అందించే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తాం. కురుబ సోదరులకు ఇన్సూరెన్స్, షెడ్లు కోరారు. పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్న పవనన్న ఆవుల కోసం షెడ్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆయనతో మాట్లాడి కురుబల కోసం షెడ్లు ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తామని మంత్రి లోకేష్ చెప్పారు. మేత భూములు, దాణా, మందులు, షెడ్‌లువంటి సమస్యలను కురుబ సోదరులు నా దృష్టికి తెచ్చారు. వాటన్నింటినీ ప్రజాప్రభుత్వం తప్పకుండా పరిష్కరించి, మీ ఆదాయాన్ని మెరుగుపర్చేందుకు కృషిచేస్తుంది. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హిందూపురం ఎంపీ పార్థసారధి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి ప్రసాద్, ఎంఎస్ రాజు, పల్లె సింధూర రెడ్డి, బండారు శ్రావణి, కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.







చైతన్యరథం

# రాష్ట్రాలు బలోపేతమైతేనే
# దేశాభివృద్ధి సాధ్యం!



- ప్రభుత్వాల కొనసాగింపుతోనే రాష్ట్రాల అభివృద్ధి
- డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్‌వల్లే ఏపీకి భారీ పెట్టుబడులు
- అవినీతిరహిత, కమిట్‌మెంట్ లీడర్‌షిప్ వల్లే బీహార్ అభివృద్ధి
- బీహార్ పారిశ్రామికవేత్తలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ భేటీల్లో మంత్రి నారా లోకేష్






పాట్నా (చైతన్య రథం): రాష్ట్రాలు బలోపేతమైతేనే దేశం అభివృద్ధి సాధిస్తుందని రాష్ట్ర విద్య, ఐటి మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాట్నాలో బీహార్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... "దేశప్రజలు ప్రధానిగా సరైన సమయంలో సరైన నేతను ఎన్నుకున్నారు. దీంతో గత పదేళ్లుగా భారతదేశం అనూహ్యంగా అభివృద్ధి చెందింది. అదేవిధంగా బీహార్ కూడా నితీష్ కుమార్‌కు ముందు, తర్వాత అన్నవిధంగా అభివృద్ధి సాధించింది. సమర్థవంతమైన నాయకుడివల్లే బీహార్ అభివృద్ధి సాధిస్తోంది. లీడర్‌షిప్ ట్రాక్ రికార్డుతోపాటు శాంతిభద్రతలు, మహిళల భద్రత, అవినీతి రహితపాలనే ఇందుకు కారణం. కేంద్ర, రాష్ట్ర సత్సంబంధాల విషయంలో ఏపీ, బీహార్‌లకు సారూప్యతలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ బులెట్ సర్కారు కారణంగా వేగవంతంగా అభివృద్ధి చెందుతోంది. చిన్న రాష్ట్రమైనప్పటికీ ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం వల్లే మా రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయి" అని పేర్కొన్నారు.

"భారత్‌లో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఏపీకి రావడానికి ప్రధాని మోడీతోపాటు కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీవైష్ణవ్‌ల సహకారం కూడా కీలకంగా ఉంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పాజిటివ్ లీడర్ షిప్, టాక్సేషన్‌లో మార్పుల కారణంగా కేవలం 12 నెలల్లో ఏపీకి గూగుల్ సంస్థను రప్పించగలిగాం. అలాగే దేశంలో అతిపెద్ద ఉక్కు పరిశ్రమను ఆర్సెలర్స్ మిట్టల్ ఏపీలో ఏర్పాటు చేయబోతోంది. వారిని రాష్ట్రానికి ఆహ్వానించినపుడు మూడు ప్రధాన సమస్యలు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రధానితో మాట్లాడటంతో వెనువెంటనే ఆ మూడు సమస్యలు పరిష్కరించారు" అని లోకేష్ స్పష్టం చేశారు.

"ఆంధ్రప్రదేశ్‌ను ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ఇందుకోసం మా ముఖ్యమంత్రి విజన్ 2047 డాక్యుమెంట్‌ను రూపొందించి, లక్ష్యాలను నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం పీపీఏలను రద్దుచేయడంవల్లే ఈసారి పెట్టుబడుల సాధనకు పదిరెట్లు కష్టపడాల్సి వస్తోంది. రాష్ట్రాలు వేగవంతమైన అభివృద్ధి సాధించాలంటే లీడర్‌షిప్ ట్రాక్ రికార్డుతోపాటు ప్రభుత్వాల కొనసాగింపు కూడా ముఖ్యం. గుజరాత్, ఒరిస్సా రాష్ట్రాల ప్రభుత్వాల కొనసాగింపువల్ల పెద్దఎత్తున అభివృద్ధి సాధించాయి. గత ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు మాపై ఎంతో నమ్మకంతో 94శాతం సీట్లతో మమ్మల్ని గెలిపించారు. ఏపీలో యువతకు ఉద్యోగాలు కల్పించడం ప్రస్తుతం మా ముందున్న ప్రధాన లక్ష్యం. ఇందుకోసం అహర్నిశలు కష్టపడుతున్నాం. త్వరలో విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా పార్టనర్‌షిప్ సమ్మిట్ నిర్వహించబోతున్నామని మంత్రి లోకేష్ ప్రస్తావించారు. సమావేశంలో బీహార్ ఇండస్ట్రీ అసోసియేషన్ నాయకులు రాంజీ, గోయంకా, మాజీ ఎంపి జివిఎల్ నరసింహారావు, రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులు, బీహార్ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

ఏపీలో వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం

పాట్నాలో బీహార్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీహార్‌లో మొదటిసారి పర్యటిస్తున్నానని, ఏపీ మంత్రిగా బీహార్‌కు రాలేదని భారతీయుడిగా వచ్చానన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి నితీష్ సమర్థ నాయకత్వంపై నమ్మకముందన్నారు. బీహార్‌లో ఎన్డీయే ప్రభుత్వాన్ని గెలిపించాలని ఇక్కడి ప్రజలను కోరేందుకు వచ్చాను. ఏపీలో అభివృద్ధి కోసం ఎన్డీయేను 94శాతం స్ట్రైక్ రేట్‌తో ప్రజలు గెలిపించారు. బీహార్‌లో కూడా ఇదే విధమైన ఫలితాలు పునరావృతం కావాలని కోరుకుంటున్నాను. ఎన్డీయే భాగస్వామిగా, దేశ పౌరుడిగా ఇది నా బాధ్యత. ఏపీలో వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. ఇక్కడ ప్రతిపక్షం ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం అని మాట్లాడుతున్నారు. ఇది సాధ్యం కాదు. బీహార్‌లో మరోసారి ఎన్డీయే విజయం సాధిస్తుందని లోకేష్ స్పష్టం చేశారు.



## టీడీపీ నేత షేక్షావలి మృతికి సీఎం చంద్రబాబు సంతాపం

అమరావతి (చైతన్య రథం): అనంతపురం అర్బన్ నియోజకవర్గ టీడీపీ నేత, దూదేకుల/ నూర్ బాషా సాధికార కమిటీ కో-ఆర్డినేటర్ షేక్షావలి మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. గుండెపోటుతో హైదరాబాద్ కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ షేక్షావలి మరణించడం బాధకర మన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం టీడీపీపై అభిమానంతో పార్టీలో చేరి షేక్షావలి సేవలందించారన్నారు. ఎన్నికల సమయంలో పార్టీ విజయం కోసం విస్తృత ప్రచారం నిర్వహించారని కొనియాడారు. షేక్షావలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# కింగ్‌పిన్స్‌ని గుర్తించాం

- ఎర్రచందనం స్మగ్లింగ్‌పై డిప్యూటీ సీఎం హెచ్చరిక
- తిరుపతి జిల్లా మామండూరులో విస్తృత పర్యటన
- ఎర్రచందనం గోదాము పరిశీలించిన డిప్యూటీ సీఎం

తిరుపతి (చైతన్య రథం): ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. తిరుపతిజిల్లాలోని మామండూరు అటవీ ప్రాంతాన్ని, మంగళంలోని ఎర్రచందనం గోదామును పరిశీలించారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో అటవీ అధికారులతో సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడారు. "ఎర్రచందనం చెట్టువెనుక ఆధ్యాత్మిక చరిత్ర ఉంది. వేంకటేశ్వరస్వామి గాయంనుంచి పుట్టిందని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఎర్రచందనం అక్రమ రవాణాపై జిల్లాల ఎస్పీలతో సమీక్ష నిర్వహించాం. శేషాచలం అడవుల్లో స్మగ్లర్లు దాదాపు 2లక్షల ఎర్రచందనం చెట్లు కొట్టేసి ఉంటారని అధికారుల అంచనా. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటుచేశాం. స్మగ్లింగును అరికట్టేందుకు ఏపీ, కర్ణాటక మధ్య ఒప్పందం చేసుకుందామని కర్ణాటక సీఎం సిద్దరామయ్యను కోరాం. ఇప్పటికే ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్న నలుగురు కింగ్‌పిన్స్‌ను గుర్తించాం. వారిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టాం" అని వెల్లడించారు.

"శేషాచలం అడవుల్లో మాత్రమే ఉండే ఎర్రచందనం చెట్లు పర్యావరణాన్ని కాపాడుతాయి. ఈ చెట్ల నరికివేతలో స్థానికులు పాల్గొనవద్దు. ఆపరేషన్ కగార్‌నుఅమలుచేస్తున్న ఈదేశంలో..ఎర్ర చందనం స్మగ్లర్ల ఆట కట్టించడం పెద్ద లెక్క కాదు. స్మగ్లింగ్ స్వచ్ఛందంగా ఆపకపోతే.. ఎలాంటి చర్యలకైనా వెనుకాడం. అటవీ చట్టం ప్రకారం.. ఎర్రచందనం స్మగ్లర్ల ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. ఒకసారి ఆపరేషన్ మొదలు పెడితే.. వెనుదిరిగే ప్రసక్తే ఉండదు. పర్యావరణాన్ని విధ్వంసం చేసే చూస్తూ ఊరుకోం. ఎర్రచందనం నరికివేతలో పాల్గొనే తమిళ నాడు కూలీలకు కూడా అవగాహనకల్పిస్తాం. వేంకటేశ్వర స్వామి భక్తులుకూడా ఎర్రచందనాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నించాలి"అని పవన్ పిలుపునిచ్చారు.

మామండూరు అటవీ ప్రాంతాన్ని సందర్శించిన డిప్యూటీ సీఎం పవన్.. అక్కడ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఎర్రచందనం, అంకుడు, తెల్లమద్ది, వెదురుతోపాటు శేషాచలంలో మాత్రమే కనిపించే అరుదైన మొక్కలు పరిశీలించి అటవీ అధికారులనుంచి వివరాలు తెలుసుకున్నారు. నేపియర్ రిజర్వ్ ఫారెస్ట్ వద్ద ఉన్న వాచ్ టవర్ నుంచి మొత్తం అటవీ ప్రాంతాన్ని వీక్షించారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోధక ఆపరేషన్స్, టాస్క్ ఫోర్స్, అటవీ సిబ్బంది కూంబింగ్ తదితర వివరాలను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. మంగళంలోని ఎర్రచందనం గోదామును పరిశీలించిన అనంతరం తిరుపతి జిల్లా కలెక్టరేట్లో అటవీ అధికారులతో సమీక్ష నిర్వహించారు.



# కళ్యాణదుర్గంలో లోకేష్ ప్రజాదర్బార్

## ప్రజలు, కార్యకర్తలనుంచి వినతులు స్వీకరణ - అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి భరోసా

కళ్యాణదుర్గం (చైతన్య రథం): అనంతపురం జిల్లా రెండో రోజు పర్యటనలో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్.. కళ్యాణదుర్గం పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద 71వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రతిఒక్కరిని మంత్రి ఆప్యాయంగా పలకరించారు. వివిధ సమస్యలపై ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. బతుకుదెరువు కోసం మస్కట్ వెళ్లిన తన సోదరి షేక్ జుబేదా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, సరైన తిండి లేక అనారోగ్యం పాలైన ఆమెను క్షేమంగా స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని గుంతకల్లుకు చెందిన షేక్ షబానా మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. తన ఇద్దరు కుమార్తెల ఉన్నత చదువుల కోసం ఆర్థికసాయం అందించాలని అనంతపురానికి చెందిన మదమంచి ప్రవీణ్ కుమార్ మంత్రి నారా లోకేష్‌ను కలసి కోరారు. కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ జేఏసీ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతపురం జిల్లా ఉప్పరపల్లిలో తాను ఐదు సెంట్ల ఇంటి స్థలాన్ని కొనుగోలుచేశానని, అయితే రామకృష్ణారెడ్డి, కుమారస్వామిరెడ్డి అనే వ్యక్తులు దౌర్జన్యపూరితంగా తన స్థలాన్ని ఆక్రమించారని పుట్టపర్తి మండలం గువ్వలకుంటపల్లి గ్రామానికి చెందిన ఈ సురేంద్రరెడ్డి మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం మౌక్తికాపురంలోని గత 40 ఏళ్లుగా 110 ముస్లీం మైనార్టీ కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. తమ గ్రామానికి చెందిన 4.86 ఎకరాల స్మశాన స్థలాన్ని ముద్దినాయనపల్లికి చెందిన ఈ అశోక్ ఆక్రమించి తప్పుడు పత్రాలతో ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.

విచారించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిబ్బంది మంత్రి లోకేష్‌ను కలిసి కోరారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

















# తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో కేంద్ర బృందం

- రేపటి నుంచి రెండురోజుల పర్యటన
- నష్టాన్ని పరిశీలించనున్న ఏడుగురు సభ్యులు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో సోమ, మంగళవారాల్లో మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో కేంద్ర బృందం పర్యటించ నుంది. ప్రకాశం, బాపట్ల, కృష్ణా, ఏలూరు, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లో నష్టాన్ని అంచనా వేయనుంది. కేంద్ర హెూం శాఖ జాయింట్ సెక్రటరీ పౌసుమి బసు నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం (ఇంటర్ మినిస్టీరియల్ సెంట్ర ల్ టీం) తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్నట్లు విపత్తుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. వీరు రెండు బృందాలుగా ఏర్పడి ఆయా ప్రాంతాలలో పర్యటిస్తారని వివరించా రు. సోమవారం టీం-1 బాపట్ల జిల్లాలో, టీం-2 కృష్ణా, ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. మంగళవారం టీం-1 ప్రకాశం జిల్లాలో, టీం-2 కోనసీమ జిల్లా ల్లో పర్యటించి నష్టాల్ని స్వయంగా పరిశీలించడంతో పాటు తుఫా న్ బాధితులతో నేరుగా మాట్లాడతారని వివరించారు. ఈ బృందం సభ్యులలో 1.కె.పొన్నుస్వామి, డైరెక్టర్, వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ, డైరెక్టరేట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ డెవలప్‌మెంట్, హైదరాబాద్ 2.మహేష్‌కుమార్, డిప్యూటీ డైరెక్టర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్ పెండిచర్, న్యూఢిల్లీ, 3.శ్రీనివాసు బైరి, డైరెక్టర్, సెంట్రల్ వాటర్ కమిషన్, హైదరాబాద్, 4.శశాంక్ శేఖర్‌రాయ్, ఎగ్జిక్యూటివ్ ఇం జినీర్, రోడ్డు రవాణా రహదారులశాఖ, 5.మనోజ్‌కుమార్ మీనా, అండర్ సెక్రటరీ, గ్రామీణాభివృద్ధి శాఖ, 6.ఆర్తి సింగ్, డిప్యూటీ డైరెక్టర్, విద్యుత్ శాఖ, న్యూఢిల్లీ, 7. సాయిభగీరథ్, సైంటిస్ట్-ఈ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, హైదరాబాద్ ఉన్నారు.

## మత్స్యకారులకు
# రూ.72 లక్షల పరిహారం



- వారి భద్రత కోసం పోలీసు రక్షణ చర్యలు
- కార్తీక మాసం బీచ్‌లలో సేఫ్ గాడ్ బాయ్స్
- ఆక్వా నష్టం అంచనాకు క్షేత్రస్థాయి పర్యటన
- మారిటైం అధికారుల సమీక్షతో మంత్రి జనార్దన్‌రెడ్డి

మంగళగిరి(చైతన్యరథం): స్థానిక మారిటైమ్ బోర్డు కార్యాలయంలో రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల మంత్రి బీ.సీ.జనార్దన్‌రెడ్డి అధికారులతో సమీక్షించారు. గత సమా వేశంలో చర్చకు వచ్చిన అంశాల పురోగతిని మారిటైమ్ బోర్డు అధికారులు మంత్రికి వివరించారు. మొంథా సైక్లోన్ సమయంలో ఉప్పాడలో నష్టపోయిన మత్స్యకారులను ఆదుకునేందుకు 26 బోట్లకు రూ.72 లక్షలు నష్టపరిహారం అందజేసేందుకు మారిటైం బోర్డ్ ఆమోదం తెలిపింది. సైక్లోన్ సమయంలో తీర ప్రాంతంలో వేటకు వెళ్లే మత్స్యకారులు భద్రత దృష్టిలో పెట్టుకుని అప్రమత్తం చేయడంతో పాటు పోలీస్ రక్షణ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. కార్తీక మాసం వంటి ప్రత్యేక సందర్భాల్లో బీచ్ సంద ర్శనకు భారీగా వచ్చే పర్యాటకుల భద్రత దృష్టిలో పెట్టుకుని టూరిజస్త్ర శాఖతో సమన్వయం చేసుకు సేఫ్ గాడ్ బాయ్స్‌ని నియమించాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. తుఫాను నేపథ్యంలో నష్టపోయిన ఆక్వా రైతులను ఆదుకునేందుకు క్షేత్ర స్థాయిలో అధికారులు ప్రత్యక్షంగా ఆయా ప్రాంతాలను సందర్శిం చాలని ఆదేశించారు. ఈ సమీక్షలో మారిటైమ్ బోర్డు చైర్మన్ దామ చర్ల సత్య, మారిటైమ్ బోర్డు సీఈవో అభిషేక్‌కుమార్, ఏపీ మారిటైమ్ బోర్డ్ చీఫ్ ఇంజనీర్ జి.వి.రాఘవరావు, ఫిషరీస్ కమిషనర్ రామ్‌శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## మృతిచెందిన న్యాయవాదుల
# కుటుంబాలకు పరిహారం



- రూ.46 కోట్ల విడుదలకు జీవో జారీ చేసిన ప్రభుత్వం
- 1150 మంది కుటుంబాలకు అండగా ప్రభుత్వం
- న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్
- న్యాయవాదుల సంక్షేమాన్ని జగన్ విస్మరించారని ధ్వజం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో మరణించిన న్యాయవా దుల కుటుంబాలకు పరిహారం అందజేసేందుకు కూటమి ప్రభుత్వం రూ.46 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. 2020 ఏప్రిల్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా మరణించిన 1150 మంది న్యాయవాదుల కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు విడుదల చేసిన మ్యాచింగ్ గ్రాంట్‌ను ఏపీ అడ్వకేట్స్ సంక్షేమ నిధి ఖాతాకు జమచేస్తామని తెలిపారు. మరణించిన ఒక్కొక్క న్యాయవాది కుటుంబానికి న్యాయవాదుల సంక్షేమ నిధి కమిటీ ఇచ్చే మొత్తానికి అదనంగా ప్రభుత్వం తరపు పరిహార భాగంగా రూ.4 లక్షలు చొప్పున వారి నామినీలకు అందజేయడం జరుగు తుందని తెలిపారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పర్యవేక్షణ లో మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు సంబంధించిన నామినీలకు పరిహారం మొత్తాన్ని పంపిణీ చేయడం జరుగుతుం దన్నారు.

ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో న్యాయవాదుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో దివంగత న్యాయవాదుల కుటుంబాలను జగన్ ప్రభుత్వం ప్రభుత్వం బాధ్యతా రాహిత్యంగా గాలికి వదిలేశారని దుయ్యబట్టారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థ పటిష్ట తకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. న్యాయవాదుల సంక్షేమా నికి కార్యాచరణ బద్ధంగా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతున్నదని పేర్కొన్నారు.

# ఎర్రచందనం దుంగలకు లైవ్ ట్రాకింగ్

- ప్రతి దుంగకు ప్రత్యేక బార్ కోడింగ్
- అటవీ అధికారులకు పవన్‌కళ్యాణ్ ఆదేశం
- మాముడూరు ఆటవీ ప్రాంతం సందర్శన



తిరుపతి(చైతన్యరథం): తిరుపతి జిల్లా మాముడూరు అటవీ ప్రాంతాన్ని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పరిశీలిం చారు. అడవిలో నాలుగు కిలోమీటర్లు ప్రయాణం చేశారు. రెండు కిలోమీటర్ల మేర కాలినడకన ప్రతి చెట్టును పరిశీలించారు. ఎర్రచందనం, అంకుడు, తెల్లమద్ది, వెదురుతో పాటు శేషాచలంలో మాత్రమే కనబడే అరుదైన మొక్కలు పరిశీలించి అటవీ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. నేపిరయర్ రిజర్వ్ ఫారెస్ట్ వద్ద ఉన్న వాచ్ టవర్ నుంచి మొత్తం అటవీ ప్రాంతం మొత్తం పరిశీలిం చారు. వెలిగొండ, శేషాచలం అటవీ సరిహద్దులు, స్వర్ణ ముఖీ నది ఎక్కడి నుంచి ఉద్భవిస్తుంది? తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. గుంటిమడుగు వాగు ఒడ్డున కూర్చుని, పరిసరాలను ఆసక్తిగా తిలకించారు. వాగుకి ఇరువైపులా ఉన్న చెట్ల వివరాలపై ఆరా తీశారు. ఎర్రచంద నం స్మగ్లింగ్,స్మగ్లింగ్ నిరోధక ఆపరేషన్స్, టాస్క్‌ఫోర్స్, అటవీ సిబ్బంది కూంబింగ్ తదితర తెలుసుకున్నారు. అనంతరం తిరుపతి జిల్లా మంగళంలో అటవీ శాఖకు చెందిన ఎర్రచందనం గోడౌన్‌ను శనివారం మధ్యాహ్నం పరి శీలించారు. 8 గోడౌన్లలో ఉన్న ఎర్రచందనం లాట్ల వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఏ, బీ, సీ, నాన్ గ్రేడ్‌ల వారీగా దుంగల వివరాలు అడిగి తెలు సుకున్నారు. ప్రతి గోడౌన్‌లో రికా ర్డులు పరిశీలించారు. ప్రతి ఎర్రచందనం దుంగకు ప్రత్యేక బార్ కోడింగ్, లైవ్ ట్రాకింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని, పట్టుబడిన దగ్గర నుంచి అమ్ముడుపోయే వరకు ఒక్క దుంగ కూడా మిస్ అవకూడదని అటవీశాఖ అధికారులను ఆదేశించారు.

# వైసీపీ నేతల కుట్రలు సాగవు



- విశాఖ డ్రగ్స్ కేసులో ఆ పార్టీ విద్యార్థి నేత
- అప్రతిష్టపాలు చేయాలనుకుని వారే ఇరుక్కున్నారు
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి
- లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కొండపి(చైతన్యరథం): రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శనివారం టంగు టూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యా లయంలో కొండపి నియోజకవర్గంలోని 77 మంది లబ్ధిదారులకు రూ.53.71 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడు తూ ఇప్పటివరకు కొండపి నియోజకవర్గంలో 1002 మంది లబ్ధిదారులకు 8.59 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించినట్టు తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద ప్రతినెలా 1వ తేదీన పేద ప్రజలకు పింఛ న్లు అందచేయడం జరుగుతుందన్నారు. దీపం పథకం 2 ద్వారా సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తూ సుమారు రూ.2700 ఆర్థిక లబ్ధి చేకూరుస్తున్నట్లు మంత్రి తెలిపారు. తల్లికి వందనం పథకం కింద ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి ఆర్థిక సహాయం అందచేయడం జరుగుతుందన్నా రు. మత్స్యకార సేవలో ద్వారా సంవత్సరానికి రూ.20 వేలు, ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సహాయం అందిస్తు న్నట్లు మంత్రి తెలిపారు. పీపీపీ మోడల్‌లో మెడికల్ కాలేజీల నిర్మాణంపై వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందన్నారు. ఈ విధానంతో మెడిసిన్ సీట్లు పెరిగి పేదలకు మేలు జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ గంజాయి, డ్రగ్స్, నకిలీ మద్యం పట్టుబడ్డా అందులో వైసీపీ వారే ఉంటున్నారని, విశాఖలో డ్రగ్స్‌తో వైసీపీ విద్యార్థి విభాగం నేత పట్టుబడ్డాడన్నారు. నకిలీ మద్యంతో మా ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలని వైసీపీ నేతలు కుట్ర పన్ని వారే ఇరుక్కున్నారని పేర్కొన్నారు.

# ఎంపీ కేశినేనిని కలిసిన నిర్మాత అశ్వినీదత్

విజయవాడ(చైతన్యరథం): వైజయంతీ మూవీస్ అధినేత, ప్రముఖ నిర్మాత చలసాని అశ్వినీదత్ శనివారం ఎంపీ కేశినేని శివనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు వచ్చిన ఆయనకు కేశినేని సాదర స్వాగతం పలికారు. అక్కడే ఉన్న ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి బుద్ధా వెంకన్నలను కూడా నిర్మాత సి.అశ్వినీదత్ కలిశారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపీ కేశినేని శివనాథ్ చేస్తున్న కృషిని అశ్వినీదత్ అభినందించారు. ఏసీఏ అధ్యక్షుడిగా రాష్ట్రంలో క్రికెట్ రంగం అభివృద్ధి కోసం కేశినేని శివనాథ్ ఎనలేని సేవలు అందిస్తున్నారని కొనియా డారు. అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణా మాలు, సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి చర్చించుకున్నారు.



చైతన్యరథం

# రాష్ట్రంలో వైద్యసేవలు భేష్

- ఉన్నతాధికారులకు కేంద్ర వైద్యబృందం ప్రశంసలు
- గ్రామీణులతో మమేకమై సేవలందిస్తున్నారని కితాబు
- చిత్తూరు, మన్యం జిల్లాల్లో ప్రభుత్వాసుపత్రుల పరిశీలన
- ఆశా వర్కర్లు, సిబ్బందికి పునశ్చరణ తరగతులకు సూచన




అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య సేవలు ప్రజలకు బాగా అందుతున్నాయని కేంద్ర వైద్యబందాలు ప్రశంసించాయి. మాతా శిశు సంరక్షణ సేవలు ప్రజలకు చేరువలో ఉన్నాయని, ఆసుపత్రుల్లో అందే చికిత్సలపై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేశారని పేర్కొన్నాయి. దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన పెరిగినందున ఎన్‌సీడీ స్క్రీనింగ్‌కు స్పందన ఎక్కువగా కనిపి స్తోందని వెల్లడించాయి. ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పిం చడం, గ్రాట్యుటీ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించడం ప్రశంసనీ యని వ్యాఖ్యానించాయి. ఆశా వర్కర్లు, ఎఎన్‌ఎంలు, సీహెచ్‌వో లు స్థానికులతో మమేకమై సేవలందిస్తున్నారని కితాబిచ్చారు. కేంద్ర వైద్యబృందాలు (17వ కామన్ రివ్యూ మిషన్) పార్వ తీపురం మన్యం, చిత్తూరు జిల్లాల్లో 4 రోజుల చొప్పున విడి విడిగా ఉప ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లా స్థాయిలోని ఆసు పత్రుల వరకు కలిపి 19 ఆసుపత్రులను సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్యసేవలను స్వయంగా పరిశీలించాయి. రోగుల ను మాత్రమే కాకుండా సమీప ప్రాంతాల్లోని స్థానికుల (కమ్యూ నిటీ)ను కూడా నేరుగా కలుసుకుని వైద్య ఆరోగ్య శాఖ తరపున అందుతున్న సేవల గురించి కేంద్ర వైద్య బందాలు ఆరా తీశా యి. గమనించిన అంశాలతో ఈ రెండు బృందాలు ఉమ్మడిగా తయారు చేసిన ప్రాథమిక నివేదికను, ముఖ్యాంశాలను శని వారం ఉదయం మంగళగిరి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో కమిషనర్ వీరపాండియన్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ చక్రధర రావు, ఎన్‌హెచ్‌ఎం ప్రోగ్రాం ఆఫీసర్‌లకు అందజేశాయి. కేంద్ర ఆరోగ్య కటుంబ సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ(ఫైనాన్స్) ఇంద్రాణి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఒక్కొక్క జిల్లాలో 4 రోజుల పాటు పర్యటన

చిత్తూరు, పార్వతీపురం జిల్లాలకు ఆరుగురితో కలిపి ఏర్పా టు చేసిన రెండు వేర్వేరు బృందాలు ఈ నెల 4 నుంచి 7 వరకు పర్యటించాయి. చిత్తూరు జిల్లాలో జాతీయ వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ కమీషనర్ డాక్టర్ జోయ అలీ రిజ్వి నేతృత్వంలో బృందం చిత్తూరులోని బోధనాసుపత్రి, కుప్పం ఏరియా ఆసుపత్రి, సదుం సామాజిక ఆసుపత్రి, గుడిపాల, శాంతిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వసంతపురం, చెంగుబల్ల, నడిగడ్డలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల (ఉప ఆరోగ్య కేంద్రాలు)ను సందర్శించింది.

### పార్వతీపురం మన్యం జిల్లాలో బృందం పర్యటన

కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఉప కార్యదర్శి డాక్టర్ భవాని సింగ్ నేతృత్వంలోని బృందం పార్వతీపురం మన్యం జిల్లాలోని పార్వతీపురం జిల్లా ఆసుపత్రి, పాలకొండ ఏరియా ఆసుపత్రి, కురుపాం సీహెచ్‌సీ కొమరాడ, బత్తిలి, కె.రామభద్రపు రం, వీరఘట్టం పీహెచ్‌సీలు, యూపీ హెచ్‌సీ జగన్నాధ పురం, చొల్లాపాదం,చిన్న కర్జిల,అద్దాల ఉప ఆరోగ్య కేంద్రాలను వైద్య బృందం నేరుగా పరిశీలించింది.

### గర్భిణులు, తల్లులకు అందే సేవలపై ప్రత్యేక దృష్టి

గర్భిణులు, తల్లులతో మాట్లాడేందుకు కేంద్ర వైద్య బృందా లు అధిక ప్రాధాన్యమిచ్చాయి. ఆశా వర్కర్ల నుంచి సలహాలు, సూచనలు అందుతున్నాయా? ఆసుపత్రులకు ఎప్పుడెప్పుడు వెళుతున్నారు? అక్కడ మందులు అందుతున్నాయా? ఇచ్చిన వాటిని సరిగ్గా వాడుతున్నారా? టీకాలు వేయించుకుంటు న్నారా? పిల్లలకు వేయిస్తున్నారా? కాన్పు అనంతరం ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన కింద నగదు పారితోషికం అందుతుందా? లేదా అని కేంద్ర వైద్యబృందాలు అడిగాయి. అలాగే తాత్కాలిక కుటుంబ నియంత్రణకు వీలుగా ఎటువంటి పద్ధతులు అనుసరిస్తున్నారు? అసలు వాటిపై అవగాహన ఉం దా? లేదా? అని ఆరా తీశాయి.

### కౌమార బాలబాలికల క్లినిక్‌లు ఎలా ఉన్నాయి?

పార్వతీపురం, చిత్తూరు జిల్లా ఆసుపత్రుల్లోని ఎన్‌సీడీ క్లినిక్ లు, కౌమార బాలబాలికల క్లినిక్‌లను కూడా కేంద్ర ఉృందాలు సందర్శించాయి. అలాగే అసుపత్రుల సమీప ప్రాంతాల్లోని స్థాని కులను నేరుగా వైద్య ఉృందాలు కలుసుకుని జననీ సురక్ష యోజన, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలు ఉపయోగపడుతున్నాయా లేవా అని తెలుసుకున్నాయి. అలాగే ఆసుపత్రులకు వెళ్లినప్పుడు వైద్యులను కలుసుకునేందుకు ఎంత సమయం పడుతుందని కూడా చిత్తూరు జిల్లా శాంతిపురం మండలానికి చెందిన ఓ మహిళను కేంద్ర వైద్య బృందం ప్రశ్నించింది.

### కాలం చెల్లిన మందులపై ఆరా

మందుల పంపిణీ కేంద్రాల్లో గడువు ముగిసిన మందుల విషయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారన్న దాని గురించి సూక్ష్మ స్థాయిలో పరిశీలించాయి. టెలీ మెడిసిన్ సేవల తీరును గమనించడమే కాకుండా వైద్యులతో కూడా మాట్లాడా యి. రోగులకు అందుతున్న ఉచిత అల్పహార, భోజనం గురించి వివరాలు నమోదు చేసుకున్నాయి. జిల్లా ఆసుపత్రుల్లోని డయా లసిస్ సెంటర్లు, టీబీ యూనిట్లు, వన్ స్టాప్ సెంటర్లు, చిన్నారుల సత్వర చికిత్స కేంద్రాలు, కౌమార క్లినిక్‌లు, ఇతర యూనిట్ల పనితీరును కూడా గమనించాయి. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల రూపకల్పన, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (అభా) ఐడీల జారీ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నాయి.

### కుప్పంలోని ఈ-సంజీవని సేవల పరిశీలన

చిత్తూరు జిల్లా కుప్పం ఏరియా ఆసుపత్రిలో ఈ-సంజీవిని కేంద్రం ద్వారా స్థానికులకు అందుతున్న వైద్య సేవల గురించి టాటా సంస్థ ప్రతినిధులతో విడిగా కేంద్ర బృందం సమావేశమై వివరాలు సేకరించింది. కుప్పం నియోజకవర్గంలో స్థానికంగా రక్త నమూనాల సేకరణ, పరీక్షల నిర్వహణ గురించి, మైనా మహిళ (మహిళా సాధికారత), కేర్ అండ్ గ్రో పథకం కింద చిన్నారులకు అందుతున్న సేవల్ని సైతం గమనించాయి. అలాగే ఈ జిల్లాలోని పలు పాఠశాలలను పరిశీలించి బాలికలకు శానిటరీ న్యాప్కిన్స్ అందుతున్నాయా? వారంవారం ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు ఇస్తున్నారా? లేదా? అని తెలుసుకున్నాయి. ఆశాల ఉద్యోగ విరమణ పెంపును 62 ఏళ్లకు పెంచడం, గ్రాట్యూటీ చెల్లింపు, ప్రసూతి సెలవు మంజూరు చేయడాన్ని వారు వైద్య బృందాలు ప్రశంసించాయి.

### కేంద్ర వైద్యబృందం సూచనలు

వైద్యుల్ని నియమించాలి. జిల్లా ఆసుపత్రుల్లోని ఎన్‌సీడీ క్లినిక్‌లలో వైద్యులను నియమించాలి. ఈ-ఔషధి వ్యవస్థను బలోపేతం చేయాలి. ఉప ఆరోగ్య కేంద్రాలకు కూడా పవర్ బ్యాక్ అప్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాసుపత్రుల్లో బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను పటిష్టం చేయాలి. వైద్యారోగ్య శాఖ సేవలను ప్రజలకు ఎలా అందించాలన్న దానిపై ఆశా వర్కర్లు, ఇతర సిబ్బం దికి తప్పనిసరగా పునశ్చ రణ తరగతులను ఎప్పటికప్పుడు నిర్వహించాలి. ఎన్‌సీడీ ద్వారా ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు గుర్తించిన వారిని పెద్దాసుపత్రులకు రిఫర్ చేయడంపై దృష్టిపెట్టాలి. టీబీ పేషంట్లకు ఎక్స్-రే సేవల ను మండల స్థాయిలో మరింత విస్తరింపజేయాలి. టీబీ రోగుల కు నగదు సాయం పంపిణీలో ఉన్న అవరోధాలను తొలగిం చాలి. మానసిక సమస్యలు కలిగిన వారికి కౌన్సెలింగ్ సేవలు మరింత చేరువ చేయాలి. పెండింగ్‌లో ఉన్న క్యాటరాక్ట్ శస్త్ర చికిత్సలు త్వరగా పూర్తి చేయాలి.

# ఐ ఫోన్ తయారీకి గేట్ వేగా కుప్పం

- యాపిల్‌కు ఇక్కడ నుంచే అల్యూమినియం
- హిందాల్కో పరిశ్రమ ఏర్పాటుతో ఉద్యోగాలు
- సీఎం చంద్రబాబు, లోకేష్‌కు కృతజ్ఞతలు
- ప్రభుత్వ చీఫ్ విఫ్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



మంగళగిరి(చైతన్యరథం): జగన్‌రెడ్డి పాలనలో ఈ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ప్రభుత్వ చీఫ్ విఫ్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మండిపడ్డారు. రూ.11 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని నాశనం చేశాడు. రాష్ట్రానికి రాజధాని కూడా లేకుండా చేసి రాష్ట్రాన్ని నకిలీ మద్యం, అక్రమ మైనింగ్, కిడ్నాప్‌లు, అత్యాచా రాలు, ఫేక్ పోస్టులు, గంజాయి వ్యాపారంతో రాష్ట్రాన్ని గందర గోళంలోకి నెట్టారన్నారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఆ సం కల్పంలో భాగంగానే 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గత 16 నెలల నుంచి దుబాయ్, అమెరికా, ఆస్ట్రేలియా, లండన్‌తో పాటు పలు దేశాలు తిరిగి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొచ్చారని అన్నారు. ఇప్పటివరకు రూ.10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి రప్పించారని చెప్పారు. ఈ రోజు సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు. అమె రికా దిగ్గజం యాపిల్ కోసం ఐఫోన్ చాసిస్‌కు అవసరమైన హై-గ్రేడ్ అల్యూమినియం ఇక నుంచి కుప్పం నుంచే సరఫరా అవు తుందని తెలిపారు. హిందాల్కో రూ.586 కోట్ల పెట్టుబడితో కుప్పంలో పరిశ్రమ ఏర్పాటు చేస్తోందని దీని ద్వారా 613 ప్రత్యక్ష ఉద్యోగాలతో పాటు లాజిస్టిక్స్, సేవలు, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో వేలాది అనుబంధ ఉపాధి అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను యాపిల్ గ్లోబల్ సప్లై చైన్‌లోకి లాగే గేట్‌వేగా కుప్పం మారిందని అన్నారు. చంద్రబాబు, లోకేష్ కష్టపడి పరిశ్రమలు తీసుకొస్తుంటే సిగ్గులేకుండా జగన్‌రెడ్డి దొంగ మెయిల్స్ పంపి అభివృద్ధిని అడ్డుకుంటున్నాడు. జగన్‌కు తన సొంత పరిశ్రమలైనా నకిలీ మద్యం పరిశ్రమ, అక్రమ మైనింగ్ దందా, గంజాయి వ్యాపారం, మహిళలను కిడ్నాప్ చేసి వ్యాపాం౦ం చేసే పరిశ్రమలు మూతపడతాయని జగన్ భయంతో ఉన్నారు. జగన్ పీపీఏలు రద్దు చేయడంతో ప్రజల సొమ్ము రూ.10 వేల కోట్లు ఫైన్ కట్టాల్సిన దుస్థితి వచ్చిందని మండిప డ్డారు. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ నేతలు ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని జిమ్మిక్కులు చేసినా వారి శ్రమ వృథా. ఈ రాష్ట్రాన్ని కాపాడేది చంద్రబాబు ఒక్కడే. జగన్ కుట్రలకు ఫుల్‌స్టాప్ పెట్టేది చంద్రబాబే అని గుర్తుపెట్టు కోవాలి. కుప్పం నియోజకవర్గానికి హిందాల్కో పరిశ్రమ తీసుకొచ్చిన లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# తొలిదశలో రూ.కోటి 95 లక్షలతో 5 పార్కులు అభివృద్ధి చేసాం

**●ఐదు దశల్లో 30పార్కులు అభివృద్ధి చేయాలన్నది లక్ష్యం**

**●ఆల్ బ్యాంకు కాలనీలో మ్యూజిక్ పార్క్‌గా తీర్చిదిద్దాం**

**●కూటమి ప్రభుత్వ ఆలోచన విధానాన్ని ప్రచారం చేయండి**

**●రాజమహేంద్రవరంలో 10వార్డులో పార్క్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): గతంలో అభివృద్ధికి నోచుకుని 30 పార్కులను అభివృద్ధి చేయాలని సంకల్పించి తొలిదశలో ఐదు పార్కులను రూ.కోటి 95 లక్షలతో అభివృద్ధి చేశామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. నగరంలోని ఆయా ప్రాంతాలలో ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని ఒకే ప్రణాళిక బద్ధంగా ఐదు దశల్లో పార్కులను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. 10వ వార్డు, ఆల్ బ్యాంక్ కాలనీలో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన మ్యూజిక్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... తొలిదశలో అభివృద్ధి చేసిన ఐదు పార్కుల్లో ఇప్పటికే నాలుగు ప్రారంభించామని, ఇది ఆఖరిదని వివరించారు. మ్యూజిక్ థీమ్‌తో అభివృద్ధి చేసిన ఈ పార్కులో సంగీత ప్రియులను అలరించే రీతిలో ఆహ్లాదకర వాతావరణం కల్పించామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. వీణ, గిటార్, హార్మోనియం, తబలా వంటి సంగీత వాయిద్యాల విగ్రహాలుగా తీర్చిదిద్దడమే కాకుండా వాకింగ్ చేస్తూ మంచి పాటలను వినడానికి మొబైల్ ఫోన్ కి బ్లూటూత్‌తో కనెక్ట్ చేసుకునే సదుపాయం కూడా ఇక్కడ కల్పించారని ఆయన తెలిపారు. సంగీత, నృత్య కార్యక్రమాలు ఏర్పాటుచేసుకుని సంతోషంగా గడిపేందుకు ఒక చక్కని వేదిక తీర్చిదిద్దారని, రెండు హైమాస్ట్ లైట్లతో వెలుగులు నింపారని ఎమ్మెల్యే వాసు అన్నారు. గత పాలకులు అయితే వాళ్ళ పాటలు విన్పించి ఆడించేవారని, ఇప్పుడు ఎవరికి ఇష్టం వచ్చిన పాట వాళ్ళు వినే స్వేచ్ఛ వచ్చిందని చమత్కరించారు.

ఒక మంచి లాన్, ఇంటిగ్రేటెడ్ డ్రిప్ ఇరిగేషన్ సిస్టం వంటి అన్ని రకాల సదుపాయాలతో తీర్చిదిద్దిన ఈ పేర్కొని ప్రజలు సరైన రీతిలో వినియోగించుకోవాలని ఎమ్మెల్యే వాసు సూచించారు. పక్కనే ఉన్న పార్కుని కూడా దీనికి అనుసంధానించేలా ప్రయత్నం చేస్తామని ఆయన ప్రకటించారు. గత పాలకుల విధానానికి, ప్రస్తుతం కూటమి పాలనకు తేడా గమనించాలని ఆయన అన్నారు. ప్రజలకు ఏది ఎక్కడ అవసరమో ప్రజలనుంచి తెలుసుకుని అందుకు అనుగుణంగా అభివృద్ధి చేసుకుంటూ వెళ్తున్నామని, దీన్ని గమనించి తెలియని వాళ్లకు కూడా తెలియజెప్పాలని ఆయన సూచించారు.

# రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు నలుగురు విద్యార్థుల ఎంపిక



చీపురుపల్లి (చైతన్యరథం): విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం పెదనడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు కె. ఇందు, ఎన్.ప్రసన్న, జె. అశ్విని, కె. కావ్య రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని రాజీవ్ క్రీడా స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి టెన్నికాయిట్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 9, 10 తేదీల్లో బాపట్ల జిల్లా చీరాలలో నిర్వహించనున్న 42వ స్టేట్ టెన్నికాయిట్ ఛాంపియన్షిప్ పోటీలకు అర్హత సాధించారు. ఈ క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో ప్రధానోపాధ్యాయుడు ఎల్. తిరుపతిరావు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.రామారావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది వారికి అభినందనలు తెలిపారు.

# ఎచ్చెర్లలో ఘనంగా ఐక్యతా ర్యాలీ

ఎచ్చెర్ల (చైతన్యరథం): ఎచ్చెర్లలో ఐక్యతా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, మేరా యువభారత్ డిప్యూటీ డైరెక్టర్ ఉజ్వల్, కూటమి నేతలు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ, శ్రీ శివానీ, శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు చిలకపాలెం నుంచి ఎచ్చెర్ల మీదుగా కేశవరెడ్డి స్కూల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

# నిరుద్యోగులకు అండగా నిలిచేందుకు 'కౌశలం'

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, యువతకు వారి విద్యార్హతలకు తగ్గట్టుగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా 'కౌశలం' పేరుతో నిరుద్యోగులకు అండగా నిలిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సర్వే పూర్తిచేసి నిరుద్యోగుల వివరాలు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ 'కౌశలం' కార్యక్రమం ద్వారా, యువత తమ విద్యార్హతలకు తగిన ఉద్యోగాలు పొందడానికి ప్రభుత్వం సహాయం చేస్తుంది. నిరుద్యోగుల వివరాలను సేకరించి, వారి నైపుణ్యాలను పరీక్షించడానికి సచివాలయాలను వేదికగా మార్చారు.

ఈ పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. నమూనా పరీక్షలు నిర్వహించి, వాటి ద్వారా వచ్చే సూచనలతో అసలు పరీక్షలను మెరుగుపరచాలని యోచిస్తున్నారు. అభ్యర్థులకు స్కిల్ టెస్ట్‌లు సమర్థంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పరికరాలు, విధివిధానాలు సచివాలయాలకు చేరాయి. ఈ పరీక్షల ద్వారా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరచుకుని, మంచి ఉద్యోగాలు సంపాదించుకోవచ్చని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ కార్యక్రమం నిరుద్యోగ సమస్యను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి, 18 ఏళ్లు పైబడిన పదో తరగతి ఆపై చదువులు పూర్తిచేసిన నిరుద్యోగ యువత వివరాలను సేకరించారు. వారి విద్యార్హత, ఆసక్తిని బట్టి వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఈ శిక్షణ కాలంలో ప్రోత్సాహకంగా కొంత మొత్తాన్ని అందిస్తారు. ఈ శిక్షణ తర్వాత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి, వర్క్‌ఫ్రం హోం ద్వారా స్థిర ఆదాయం పొందేలా ప్రభుత్వం చూస్తుంది. ఈ ప్రక్రియలో భాగంగా, పదో తరగతి, ఇంటర్, డిగ్రీ,బి.టెక్, డిప్లొమా, పీజీ, పీహెచ్‌డీ, ఐటీఐ చదివిన నిరుద్యోగులకు ముందుగా స్కిల్ టెస్ట్ నిర్వహిస్తారు. యువతకు వారి ప్రతిభ, ఆసక్తిని గుర్తించి, తగిన ఉద్యోగ, ఉపాధి మార్గాలను అన్వేషిస్తారు. ప్రభుత్వం ఉచితంగా శిక్షణ ఇస్తుంది. ఆ తర్వాత, ఉద్యోగానికి అవసరమైన అర్హతను నిర్ణయించి, వర్క్‌ఫ్రం హోం ద్వారా స్థిరమైన ఆదాయం సంపాదించుకునేలా సహాయం అందిస్తారు. ఈ కార్యక్రమం నిరుద్యోగ యువతకు నైపుణ్యాలను అందించి, ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుంది. నిరుద్యోగులు ఇంట్లో నుంచి వారి దగ్గర ఉడే కంప్యూటర్, ల్యాప్‌టాప్, మొబైల్ ద్వారా వర్క్ ఫ్రం హోం ఉద్యోగాలు చేసుకునేలా కసరత్తు చేస్తున్నారు. వారికి విద్యార్హతను బట్టి ఉద్యోగాలు వస్తాయి.. వారికి ప్రతి నెలా మంచి జీతం అందేలా చూస్తారు. అంతేకాదు ఆయా కంపెనీలు, సంస్థల అవసరాలకు తగినట్లుగా రాష్ట్ర యువతకు అవసరమైన శిక్షణ ఇస్తారు.

# పాలకొల్లులో జాతీయస్థాయి టెన్నిస్ టోర్నమెంట్



పాలకొల్లు (చైతన్యరథం): పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు కాస్మో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నీ శనివారం ప్రారంభమైంది. తొలి రోజు క్వాలిఫై మ్యాచ్లు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్వాలిఫై రౌండ్లలో 82 మంది క్రీడాకారులు తలపడుతున్నారు. వీరిలో ఎంపికైన వారితో పాటు మరో రెండు వందల మంది క్రీడాకారులు ఈ నెల 10 నుంచి జరిగే పోటీల్లో తలపడనున్నట్లు క్లబ్ కార్యదర్శి రాజు స్పష్టం చేశారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ట్రోఫీలతో పాటు రూ.4 లక్షల నగదు బహుమతులు అందించనున్నట్లు ఆయన తెలిపారు.

# చీపురుపల్లిలో అగ్ని ప్రమాదం... అహుతైన స్క్రాప్ గోదాం



చీపురుపల్లి (చైతన్యరథం): విజయనగరం జిల్లా చీపురుపల్లిలో శ్రీకాకుళం ప్రధాన రహదారి సమీపంలో శనివారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. బీసీ బాలికల వసతిగృహం సమీపంలో ఉన్న గంటా సతీష్ కుమార్కు చెందిన పనికిరాని పాత వస్తువులు కొనుగోలు చేసే దుకాణం (స్క్రాప్)లో ఒక్కసారిగా మంటలు రావడంతో లోపల ఉన్న సామాన్లన్నీ అగ్నికి ఆహుతయ్యాయి. ఈ సమాచారం అందుకున్న అగ్నిమాప కేంద్రం సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. దుకాణంలో ఉన్న సామాన్లన్నీ కాలిపోవడంతో యజమానులు జీవనాధారం కోల్పోయామంటూ లబోదిబోమంటూ రోధించారు.

# విద్యార్థినుల వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది : ఎమ్మెల్యే ముప్పిడి

తాళ్లపూడి (చైతన్యరథం): ఇటీవల వేగేశ్వరపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థినులు గాయపడ్డారు. అయితే వారి చికిత్సకు అయ్యే వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం తాళ్లపూడిలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను ఆయన పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు, చదువు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ఎటువంటి ఖర్చు లేకుండా ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రమాదానికి కారణమైన యువకులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సై రామకృష్ణను ఆదేశించారు. పాఠశాలకు వెళ్లి, వచ్చే సమయాల్లో పోలీసు సిబ్బంది ఉండాలన్నారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ, భారతీయ జనతా పార్టీ మండలాధ్యక్షుడు పరమేశ్వరరావు, రామకృష్ణ ఏఎండీ చైర్మన్ శ్రీరామ్, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు కైగాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన సీఈవో



పోలవరం (చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టు పనులను ప్రాజెక్టు అథారిటీ సీఈవో అతుల్ జైన్ శనివారం పరిశీలించారు. డిప్యూటీ డైరెక్టర్లు శంకర్, డి.ఎన్ ప్రసాద్, ప్రవీణ్‌తో కలిసి గ్యాప్ 1లో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం గ్యాప్ 2 లో జరుగుతున్న డయా ఫ్రమ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోభివృద్ధి గురించి ఈఎన్సీ సీఈవో నరసింహమూర్తికి వివరించారు. అనంతరం జలవనరుల శాఖ, ఇతర విభాగాల ప్రతినిధులు, గుత్తేదారులతో అతుల్ జైన్ సమీక్షించారు. ఈ సందర్భంగా అతుల్ జైన్కు ఈఎన్సీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెగా ఇంజినీరింగ్ సంస్థ జీఎం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# కిర్లంపూడిలో దూసుకొచ్చిన మృత్యుశకటం

- జాతీయ రహదారిపై కారు బీభత్సం... అదుపుతప్పి బస్సు షెల్టర్‌లో వేచి ఉన్నవారిపైకి దూసుకెళ్లిన కారు
- ముగ్గురు మృతి... మరో ముగ్గురికి తీవ్రగాయాలు... క్షతగాత్రుల్ని ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
- ఘటనాస్థలికి హుటాహుటిన వెళ్లిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ...



కాకినాడ (చైతన్యరథం): కిర్లంపూడి మండలం సోమవారం గ్రామం వద్ద జాతీయ రహదారిపై కారు బీభత్సం సృష్టించింది. అదుపుతప్పి బస్సు కోసం ఎదురుచూస్తున్న వారిపై దూసుకెళ్లింది. ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోయగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. అన్నవరం నుంచి రాజమహేంద్రవరం వైపు వస్తున్న కారు సోమవారం వద్ద వ్యక్తులపైకి దూసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు.

**ఇద్దరు విద్యార్థినులు సహా ముగ్గురికి తీవ్రగాయాలు**

ప్రమాదంలో ముగ్గ వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ప్రమాదంలో మరో ముగ్గురు గాయపడ్డారు. ఇందులో ఇద్దరు విద్యార్థినులు ఉన్నారు. క్షతగాత్రుల్ని ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జగ్గంపేటకు చెందిన వేములకొండ జోగారావు తన కుటుంబ సభ్యుల వివాహానికి అన్నవరం సత్యదేవుని ఆలయానికి వెళ్లి ఈ ఉదయం తిరిగి వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏడున్నర గంటల సమయంలో సోమవరం వద్ద జాతీయ రహదారి వద్ద ఉన్న బస్సు షెల్టర్‌ను కారు వేగంగా ఢీ కొట్టింది. దీంతో కారు టైరు పేలిపోవడంతో మూడు పల్టీలు కొట్టింది. ఇదే సమయంలో ఇంటి నిర్మాణ సామాగ్రిని తొట్టె రిక్షాపై వేసుకుని జాతీయ రహదారిపై తోసుకుంటూ వెళుతున్న సోమవరం గ్రామానికి చెందిన మోర్త ఆనందరావు (60), మోర్త కొండయ్య (30) ఏలేశ్వరానికి చెందిన కాకాడ రాజు (61) అక్కడికక్కడే మృతి చెందారు. వీరితో పాటు పనికి వెళుతున్న సోమవరానికి చెందిన బత్తిన భద్రం తీవ్రంగా గాయపడ్డారు. కళాశాలకు వెళ్లేందుకు బస్సు షెల్టర్ వద్ద నిరీక్షిస్తున్న ఇర్రిపాక గ్రామానికి చెందిన చీపురుపల్లి ఫణిశ్రీ, కొండ్రపు చైతన్య కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. అతివేగంతో పాటు నిర్లక్ష్యంగా కారు నడపడమే ప్రమాదానికి కారణమని పోలీసులు గుర్తించారు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో నలుగురు వ్యక్తులు ఉన్నారు. వారంతా స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

**ఘటనాస్థలికి హుటాహుటిన వెళ్లిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

నిరుపేదలైన కూలీలు ప్రమాదంలో మృతి చెందడంతో వారి బంధువుల రోదనలతో ప్రత్తిపాడు, జగ్గంపేట ప్రభుత్వాసుపత్రులు మిన్నంటాయి. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హుటాహుటిన ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం ఘటనా స్థలానికి చేరుకుని పోలీసుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి బాధితుల్ని ఓదార్చారు. బస్సు షెల్టర్‌ను ఢీ కొట్టిన తర్వాత కారు టైరు పేలినట్టు మృతుడి కుటుంబీకులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోద చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# “కే- శాట్” శాటిలైట్ సర్వీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బృందం




ఏలూరు ట్రోంసో–నార్వే (చైతన్యరథం): నార్వే పర్యటనలో ఉన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఇతర ఎంపీల బృందం గత శుక్రవారం పలు సమావేశాలు, పలు సంస్థల సందర్శనలో బిజీగా గడిపింది. ఉదయం ట్రోంసో నగరంలో స్థానిక వ్యాపారవేత్తలు, పలు పరిశ్రమల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో భారత ఎంపీలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భారత్ – నార్వే దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఉపాధి అవకాశాల పెంపునకు సంబంధించి చర్చలో పాల్గొన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. భారత్ సందర్శించవలసిందిగా నార్వే పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. అనంతరం ప్రెస్ట్‌వానెట్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఇక్కడ అమలు చేస్తున్న విద్యా విధానం గురించి అకాడమీ డైరెక్టర్, ప్రిన్సిపాల్ భారత ఎంపీలకు వివరించారు. శు క్రవారం మధ్యాహ్నం ఎంపీల బృందం వాతావరణ, నిఘా సమాచారాన్ని అందించే ప్రఖ్యాత “కే– శాట్” శాటిలైట్ సర్వీస్ స్టేషన్ ను సందర్శించారు. రాడార్ మరియు ఆప్టికల్ వనరుల నుండి డేటాను ఉపయోగించి సముద్ర పర్యవేక్షణ మరియు నిఘా సేవలందించడంలో ప్రపంచంలోనే అగ్రగామి సంస్థ అయిన KSAT సందర్శించడం ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకున్నామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈ సందర్భంగా చెప్పారు. “నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్” ప్రోగ్రాంలో భాగంగా నార్వేలో గత ఆరు రోజులుగా కొనసాగుతున్న భారత ఎంపీల పర్యటన శనివారంతో ముగుస్తుంది.

## రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా ఆందోళనలు గందరగోళం సృష్టిస్తున్న జగన్ రెడ్డి

అనకాపల్లి (చైతన్యరథం): రాష్ట్రానికి పెట్టుబడుదారులు సమావేశాలు ప్రభుత్వం నిర్వహించినప్పుడు జగన్‌రెడ్డి వైసీపీ శ్రేణులకు ఆందోళన చెయ్యమని రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా సైకో జగన్ రెడ్డికి ఆలోచన చేస్తున్నట్లుగా ఉందని మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఈనెల 14 15 తేదీల్లో సమ్మెట నిర్వహించడానికి అనేక దేశాల నుండి పెట్టుబడిదారులు రావడానికి సిద్ధమవుతున్న సమయంలో ఈ నెల 12వ తేదీన ఫీజు రీయింబర్స్మెంట్‌పై వైసిపి విద్యార్థి విభాగానికి పిలుపునివ్వడం పెట్టుబడిదారులను బెదిరించడానికి నాగ జగదీష్ జగన్‌రెడ్డిపై మండిపడ్డారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ 3000 కోట్లు బకాయిలు పడ్డారని, బీటెక్ ఎంటెక్ చదువుకునే విద్యార్థులుపై చదువులకు వెళ్లలేని పరిస్థితి కల్పించారని, ఐదు సంవత్సరాలు కాలంలో 44 లక్షల ఉద్యోగాలు కల్పించానని, ఉత్తర కుమార్ ప్రగల్బాలు పలికారని తాను ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో 11406 పోస్టులకు ప్రకటన చేసి ఒక్క పోస్టును కూడా భర్తీ చేయలేని దద్దమ్మ తాను నమ్ముకున్న అబద్ధాలనే ప్రచారం చేస్తున్నారని, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దేశ దేశాలు తిరిగి పెట్టుబడిదారులతో సమావేశాలు నిర్వహించి రాష్ట్రంలో పెట్టుబడులు సాధించి 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంపై సంధి పేలాపల చేస్తున్నారని, వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం కేసులో దోపిడీ చేసిన, నకిలీ మద్యం కేసులో సూత్రధారి పాత్రధారి జోగు రమేష్‌ను సహజ వనరులను దోచుకున్న వారికి స్థానిక సంస్థలు ఎన్నికల్లో మరోసారి బుద్ధి చెప్పాలని ప్రజలకు నాగ జగదీష్ విజ్ఞప్తి చేశారు.

## కోనసీమ జిల్లా సమగ్రాభివృద్ధికి సమన్వయ కృషి

- కోనసీమ జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- తుఫానులో అధికార యంత్రాంగం చక్కగా పనిచేసింది
- తుఫాను విపత్తును ప్రభుత్వం సమర్ధవంతంగా ఎదుర్కొంది
- అధికార యంత్రంగానికి అభినందించిన మంత్రి



కోనసీమ జిల్లా (చైతన్యరథం): సమగ్రాభి వృద్ధికి సమన్వయ కృషి చేయడం జరుగుతుందని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ జిల్లా సమీక్ష కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన స్థానిక కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ ప్రభావంతో జరిగిన నష్టాలు, వ్యవసాయ ఉద్యాన పౌరసరఫరాలు మార్కెటింగ్, విద్యుత్ వివిధ రెవెన్యూ సమస్యలు వైద్యవసతుల కల్పన పశు సంవర్ధన పాడి పరిశ్రమల పనితీరుపై విస్తృతంగా చర్చించారు. ఈ సంద ర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ... జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతిని ధులు అధికారులు సమన్వయంతో సమర్ధవంతమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలన్నారు. మొంథా తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దగ్గర నుండి క్షేత్రస్థాయి జిల్లా యంత్రాంగం ప్రజాప్రతినిధులు భాగస్వామ్యంతో చేపట్టిన ముందస్తు హెచ్చరికలు తీసుకున్న చర్యలు సఫలీకృతం కావడంతో నష్టాలను నివారించగలిగామన్నారు. అయినప్పటికీ దురదృష్టవశాత్తు ఒక మహిళ చెట్టు పడి చనిపోవడం దురదృష్టకరమన్నారు. తుఫాను ప్రభావిత మండలాలలో పంట గృహ ఆస్తి నష్టాలు అంచనా రూప కల్పన ప్రక్రియ ఈనెల 7తో ముగిసిందన్నారు. రైతుల సకాలంలో నష్ట పరిహారం ఇన్పుట్ సబ్సిడీ అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ ఉద్యాన అధికారులు ప్రజా ప్రతినిధులు వివిధ పంటల పరిస్థితిపై వివరాలు అందించారు. బాధిత కుటుంబాలకు అందిన పునరావాస తాత్కాలిక సహాయక ఉపశమన చర్యలను అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల లబ్ధి ప్రతీ నిరుపేదకు చేరాలని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అధికారులు పారదర్శకత పాటించాలన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలకు మంచి పాలనను అందించాలన్న దృక్పథంతో అధికారులు పనిచేయాలన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా పునరావాస కేంద్రం నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు ప్రతి ఒక్క కుటుంబానికి 3000 రూపాయలు నగదు, 25 కేజీల బియ్యం, నిత్యావసరాలు ఇచ్చి పంపించామన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో హెక్టారుకు 20వేల రూపాయల నష్టపరిహారం ఉండగా.. వైసీపీ ప్రభుత్వం రూ.17 వేలకు తగ్గించిందని విమర్శించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో 25 వేల రూపాయలు చేశామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన రీ సర్వే వల్ల చాలా సమస్యలు ఉత్పన్నమయ్యాయని తెలిపారు. వారు చేసిన రిసర్వే వల్ల అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, చాలా ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు అతి ప్రధానమైన సమస్య గోదావరి డెల్టా కాలువలని తెలిపారు. ఈ డెల్టా పంట కాలువలు పూడుకుపోవడం వల్ల వ్యవసాయాలు పాడవుతున్నాయని చెప్పారు. ఎంత డబ్బు ఖర్చయినా సరే ఒక ప్రాజెక్ట్ రూపంలో తీసుకొని నీటిపారుదల వ్యవస్థను బాగు చేసేందుకు ప్రభుత్వ ఆలోచిస్తోందన్నారు. దీని కోసం సమగ్ర సర్వే చేసేందుకు రూ.12 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. టిడ్కో ఇళ్ళను అయిదు సంవత్సరాలు మరుగున పెట్టింది గత వైసీపీ ప్రభుత్వమని మండిపడ్డారు. మార్చ్‌లోగా అన్ని ఇళ్ళను పూర్తిచేసి గృహప్రవేశాలు చేయిస్తామని స్పష్టం చేశారు. తుఫాను పంట నష్టపరిహారం అంచనాలు వచ్చాయని.. వాటిని కేంద్రానికి పంపిస్తున్నామని తెలిపారు. కేంద్రం సహకారంతో త్వరలోనే నష్టపరిహారం అందిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. జిల్లాలో సమస్యగా ఉన్న డెల్టా ఆధునికరణ డ్రైనేజీలలో పూడుకు తేట పనుల కొరకు 12 కోట్లు సర్వేకి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు కేటాయించినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనలు క్రోడీకరించి డెల్టా డ్రైనేజీ పూడికతీత ఆధునీకరణ వ్యవస్థకు అవసరమైతే బ్యాంకు రుణం ద్వారా చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.

కార్మిక శాఖ మంత్రి సుభాష్ మాట్లాడుతూ... ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారుల సమన్వయంతో తుఫాను సమర్థవంతంగా ఎదుర్కొనగలిగామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలె క్టర్ ఆర్ మహేష్ కుమార్, డిఆర్ఓ కే మాధవి, శాసన మండల సభ్యులు పేరా బత్తుల రాజశేఖరం, తోట త్రిమూర్తులు, బొమ్మి ఇజ్రా యిల్, కె సూర్యనారాయణ రావు, శాసనసభ్యులు ఏ ఆనందరావు, బండారు సత్యానందరావు వేగుళ్ళ జోగేశ్వరరావు, దేవ వర ప్రసాద్ గిడ్డి సత్యనా రాయణ, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



చైతన్యరథం

## వాట్సాప్‌లోనే పౌరసేవలు - మనమిత్రను వినియోగించండి : గళ్ళామాధవి



గుంటూరు (చైతన్యరథం): ప్రజలకు వద్దకే ప్రభుత్వం.. ప్రజల చేతిలో ప్రభుత్వం అనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం మన మిత్ర పేరుతో తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 9552300009ను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలందరూ తమ మొబైల్ ఫోన్లలో వినియోగించుకోవాలని ఆమె సూచించారు. అందుకు అనుగుణంగా సచివాలయ అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. కూటమి ప్రభుత్వం వేగవంతంగా పౌర సేవలను అందిస్తోందని, మన మిత్ర యాప్ ద్వారా "ప్రజల చేతిలో ప్రభుత్వం" అనే భావనను సాకారం చేసేందుకు చర్యలు తీసుకున్నట్టు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ "బటన్ నొక్కితే పౌర సేవలు అందిస్తాను" అని ఇచ్చిన హామీని అమలు చేస్తూ వాట్సాప్ ద్వారా పౌర సేవలు అందుబాటులోకి వచ్చాయని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు ప్రజల్లో మన మిత్ర సేవలపై విస్తృత అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు.

## మంచి పారిశ్రామికవేత్తను కోల్పోవడం బాధాకరం

**● ముక్కామల సురేంద్రబాబుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే యార్లగడ్డ**



గన్నవరం (చైతన్యరథం): విలువలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న మంచి పారిశ్రామికవేత్త ముక్కామల సురేంద్రబాబు ఆకస్మిక మరణం బాధాకరమని ఆయన లేని లోటు పారిశ్రామిక రంగానికి తెలుగుదేశం పార్టీకి తీర్చలేనిదని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. ఇటీవల మరణించిన సురేంద్రబాబు సంస్మరణ సభ శనివారం ఉదయం గన్నవరంలోని ఏపీ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వెంకట్రావ్ సురేంద్ర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రసంగిస్తూ కుగ్రామం నుంచి వచ్చి పారిశ్రామిక రంగంలో చెరగని ముద్ర వేసిన సురేంద్రబాబు చిరస్మరణీయుడు అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దూరంగా ఉన్న పారిశ్రామికవేత్తలతో సహా అనేకమంది అధికారం వచ్చిన వెంటనే మేము మీ పార్టీ అంటూ అధికార పార్టీవైపు రావడం సహజంగా చూస్తుంటామని కానీ సురేంద్రబాబు 2024 ఎన్నికల్లో తనకు బహిరంగ మద్దతు ప్రకటించి తన విజయం కోసం ఎంతగానో కష్టపడ్డారని గుర్తు చేసుకున్నారు. ఆయనకు ఏదైనా అవసరమైతే ఫోన్లో చెప్పమన్నా చెప్పకుండా నేరుగా వచ్చి కలిసి మాట్లాడటం ఆయన సంస్కారానికి నిదర్శనంగా యార్లగడ్డ పేర్కొన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే సురేంద్రబాబు లేరన్న నిజాన్ని జీర్ణించుకోలేక పోతున్నామని సురేంద్రబాబు ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, కామినేని శ్రీనివాస్ తదితరులు సురేంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే బోడె శ్రీకారం



కంకిపాడు (చైతన్యరథం): పెనమలూరు నియోజకవర్గంలోని ఉయ్యూరు మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలోని మూడు మండలాలు రెండు మున్సిపాలిటీల్లో ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు, రహదారులు డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రధానంగా మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.కోటి నిధులు కేటాయించి పనులు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. వీటిలో 16, 17 వార్డుల్లో రూ.14 లక్షల నిధులతో సెంట్రల్ డివైడర్, రూ.40 లక్షల నిధులతో తారు రోడ్డు, రూ.18 లక్షల నిధులతో సీసీ డ్రైన్, 17, 18 వార్డుల్లో రూ.20 లక్షల నిధులతో సీసీ డ్రైన్ పనులకు చేపట్టనున్నారు.

## పైలెట్ ప్రాజెక్టు కింద వెంగళాయపాలెం చెరువు అభివృద్ధి

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధి గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెం చెరువు వద్ద ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అమృత్ సరోవర్ ప్రాజెక్టు పనుల పురోగతిని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. వాటర్ షెడ్ పథకంలో భాగంగా వెంగళాయపాలెం చెరువును పైలట్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కోటి రూపాయలతో చేపట్టిన ఈ ప్రాజెక్టు.. ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామన్నారు. వైసీపీ హయాంలో జరిగిన విధంగా నిధుల దుర్వినియోగం జరగదన్నారు. ఎప్పుడూ శూన్యం నుంచి సంపద సృష్టించాలనే సీఎం చంద్రబాబు ఆలోచన చేస్తుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## వినుకొండలో మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగవంతం

**●రూ.25 లక్షల సీసీ రోడ్డు, డ్రైనేజీ ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ**

**●ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం...**

**●శాలివాహన నగర్‌లో సీసీ డ్రైనేజీ నిర్మాణ ఆరంభం**



వినుకొండ (చైతన్యరథం): వినుకొండ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ, ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు గారు శనివారం 15వ వార్డులో రూ.25 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ కాలువను ప్రారంభించారు. అదే విధంగా శాలివాహన నగర్‌లో చేపట్టిన సీసీ డ్రైనేజీ పనులను కూడా లాంఛనంగా ప్రారంభించారు. వజ్రం రెస్టారెంట్ నుండి సాయిరామ్ ఆటోమొబైల్స్ వరకు నిర్మించిన రోడ్డు, అలాగే శాలివాహన నగర్‌లో అమలు చేస్తున్న డ్రైనేజీ వ్యవస్థ ం పట్టణ ప్రజలు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న మురుగునీటి పారుదల మరియు రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం కానున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన జీవి ఆంజనేయులు... ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం మా ప్రభుత్వ ప్రాధాన్యత. అభివృద్ధి అంటే కేవలం మాటలు కాదు, ప్రజలకు కనబడే విధంగా జరిగే పనులు."వర్షాకాలంలో దుర్గంధం, నీటి నిల్వలు, వ్యాధుల సమస్యలు శాలివాహన నగర్‌లో సంవత్సరాలుగా కొనసాగాయి. ఈ సీసీ డ్రైనేజీ ద్వారా ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. పట్టణంలో ప్రతి వార్డును పరిశీలించి, అవసరాల ప్రాతిపదికన రోడ్లు, కాలువలు, త్రాగునీటి సౌకర్యాల అభివృద్ధిని దశల వారీగా కొనసాగిస్తున్నాం.అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల పాలుపంచుకోవడం, వారి అభిప్రాయాలు తీసుకోవడం, పనులను వేగం–నాణ్యతతో పూర్తి చేయడం ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, పట్టణ నాయకులు, మున్సిపల్ అధికారులు, జనసేన, బిజెపి, టిడిపి పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఏడాదికి రూ.200 కోట్ల పైబడి ఆదాయం రావాలి : ఎమ్మెల్యే బూర్ల



కాకుమాను (చైతన్యరథం): ప్రత్తిపాడు మార్కెట్ యార్డును జాగ్రత్తగా నిర్వహణ చేస్తే ఏడాదికి రూ.200 కోట్లకు పైబడి ఆదాయం వస్తుందని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. శనివారం గుంటూరు రూరల్ మండలంలోని అంకిరెడ్డిపాలెంలో తాత్కాలిక ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రత్తిపాడు నియోజకవర్గ మార్కెట్ యార్డు పరిధిలోని 75 శాతం ఎక్స్ పోర్టర్లు ఉన్నారని చెప్పారు. అధికారంగా చేయాల్సిన పనులను తాను చేస్తానని చెప్పారు. మార్కెట్ యార్డు సభ్యులు గ్రామాల్లోని రైతులను ప్రోత్సహించాలన్నారు. రైతుల నుంచి ఉత్పత్తులు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలా చేస్తే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మార్కెట్ యార్డులో రూ.300 కోట్ల ఆదాయం వస్తే అందులో 30 శాతం యార్డుకు వస్తుందని, ఆ నిధులతో 5 మండలాల్లో అభివృద్ధి పనులు చేపట్టవచ్చన్నారు. సీఎం చంద్రబాబు మార్కెట్ యార్డు పరిధిని పెంచేలా కనీసం 200 ఎకరాలు ఉండేలా చేస్తామని చెప్పారన్నారు. అందులోనే పంట ఉత్పత్తులు నిల్వ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అమరేశ్వరి, డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం గ్రీన్ సిగ్నల్‌తో డ్వాక్రా మహిళలకు తీపికబురు

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రంతో కలిసి డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలున్న రంగాలను గుర్తించి, వారికి అండగా నిలుస్తోంది. డ్వాక్రా మహిళల కోసం క్లస్టర్ల ఏర్పాటు దిశగా అడుగులు వేస్తోంది.. ఇప్పటికే 9 ప్రాంతాలను కేంద్రానికి నివేదించగా గుంటూరులో పచ్చళ్ల తయారీ, బాపట్ల, కర్నూలులో చేనేత క్లస్టర్లకు కేంద్రం ఆమోదం తెలిపింది. మరో ఆరు క్లస్టర్లకు త్వరలో గ్రీన్ సిగ్నల్ రానుంది. ఈ పనులను వెంటనే ప్రారంభించాలని కేంద్రం సూచించింది. ఈ పథకాల ద్వారా 11,475 మంది మహిళలు లబ్ధి పొందనున్నారు. మరో వారం, పది రోజుల్లో ఈ ఆరు క్లస్టర్లకు కూడా అధికారిక అనుమతులు వచ్చే అవకాశం ఉంది. కేంద్రం ఈ క్లస్టర్ల ఏర్పాటుకు సంబంధించి.. అధికారిక ఆమోదం కోసం వేచి చూడకుండా.. పనులు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

## రూ.1772 కోట్లతో మైక్రోసాఫ్ట్ భారీ క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు

అమరావతి (చైతన్యరథం): ప్రముఖ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్వాంటమ్ కంప్యూటింగ్ స్థాపనకు శ్రీకారం చుట్టింది. ఏకంగా రూ.1,772.08 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదించింది. ఇందులో భాగంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీలో 1,200 క్యూబిట్ సామర్థ్యమున్న (50 లాజికల్ క్యూబిట్స్) భారీ క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనుంది. క్వాంటం వ్యాలీ భవనానికి ఆనుకుని 4 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ప్రత్యేక భవనంలో మైక్రోసాఫ్ట్ ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి, ఈ భవనానికి క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ 50 ఎకరాలు కేటాయించింది. ప్రభుత్వ ప్రకటన మేరకు క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ జనవరి 1, 2026 నాటికి కార్యకలాపాలకు సిద్ధంగా ఉంటుంది.

# ప్రతి ఎకరాకు సాగునీరు అందాలి

## నవంబర్ 15వ తేదీ నుంచి నీటి విడుదలకు ఐఏబీలో నిర్ణయం

నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్వేపల్లి సమస్యలపై ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడారు. నేలటూరు జెట్టీ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మొంథా తుఫాన్ పరిహారం మత్స్యకార కుటుంబాలన్నింటికీ అందించాలన్నారు. అర్హత కలిగిన ప్రతి ఆక్వా రైతుకు యూనిట్ విద్యుత్ రూ.2కే ఇవ్వాలన్నారు. సముద్రతీర ప్రాంతం కోతకు గురికాకుండా రిటైనింగ్ వాల్ నిర్మించాలన్నారు. నీటి కేటాయింపులలో జరిగిన చిన్నచిన్న పొరపాట్లను సరిదిద్ది ప్రతి ఎకరాకూ నీళ్లు అందేలా చూడాలన్నారు. ప్రతి 10 వేల ఎకరాలకు కచ్చితంగా 1 టీఎంసీ నీటిని మాత్రమే వాడేలా సాగునీటి యాజమాన్యం చేయాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో 1.10 లక్షల ఎకరాలకు 40 టీఎంసీల నీటిని వథా చేసిన పరిస్థితులను పునరావతం కానివ్వకూడదని కోరారు.

పుష్కలంగా అందుబాటులో ఉన్న సాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. నీటి నిర్వహణలో కీలకమైన లస్కర్లకు జీతాలు చెల్లించాలని చెప్పారు. పేదల ఇళ్ల నిర్మాణం విషయంలో హౌసింగ్ అధికారులకు నిర్లక్ష్యం తగదున్నారు. పనికిరాని బేస్మెంట్లను తొలగించి కాంట్రాక్టర్లతో తిరిగి కట్టించే బాధ్యత అధికారులే చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాసిరకంగా ఉన్న బేస్మెంట్లపై నిర్మాణాలు కొనసాగించి పేదల బతుకులతో చెలగాటమాడొద్దన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను సర్వనాశనం చేసేశారుని విమర్శించారు. పమాదకరంగా సర్వేపల్లి రిజర్వాయర్ ఆధునికీకరణకు వెంటనే ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలన్నారు. తిరుపతి జిల్లా కేవీబీపురం మండలంలో రాయలచెరువు తెగిపోయిన ఘటనను దష్టిలో ఉంచుకుని వెంటనే అప్రమత్తం కావల్సిన అవసరం ఉందని హెచ్చరించారు. కండలేరు స్పిల్ వే నుంచి వరద ప్రవాహం సాఫీగా ప్రవహించేందుకు మార్గాన్ని సుగమం చేయాలన్నారు.



అటవీశాఖ అనుమతులు సాధించడంతో పాటు రూ.95 కోట్లతో ప్రతిపాదించిన పనులకు నిధులు సాధించుకుని వెంటనే ప్రారంభించాలన్నారు. గతంలో స్పిల్ వే నుంచి 40 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన సందర్భంలో పర్వతాపురం, పులికల్లు, అంకుపల్లి, వావింటపర్తి గ్రామాలను ఖాళీ చేయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. ఇటీవల కూడా అలాంటి పరిస్థితి తలెత్తుందని కలెక్టర్ హిమాన్షు శుక్లా జోక్యంతో యుద్ధప్రాతిపదికన జంగిల్ క్లియరెన్స్ చేయాల్సివచ్చిందన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే నిధులు సాధించుకోవాలన్నారు. జాతీయ రహదారులపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. నెల్లూరు, చెన్నై జాతీయ రహదారిని ఆరులేన్లుగా మార్చేందుకు డీపీఆర్ సిద్ధమైందని, మిగిలిన ప్రాంతాల్లోనూ అవసరమైన చోట్ల ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణానికి చర్యలు చేపట్టామని అధికారులు వెల్లడించారు



# టీడీపీలో కార్యకర్తలకు సముచిత స్థానం

## రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

నెల్లూరు, (చైతన్యరథం): నాయకులు, కార్యకర్తలు నిరంతరం యాక్టివ్‌గా ఉంటే టీడీపీకి తిరిగేలేదని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటు మృతుడి కుటుంబానికి రూ. 5 లక్షల టీడీపీ బీమా

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర తరుపున చెక్కును అందజేసిన టీడీపీ కనిగిరి నేతలు

కనిగిరి, (చైతన్యరథం): వెలిగండ్ల మండలంలోని ఇమ్మడిచెరువుకి చెందిన టీడీపీ కార్యకర్త వేశాపోగు గత 5నెలలు క్రితం పాము కాటు కి ప్రమాదవశాత్తు మరణించటం జరిగింది. స్థానిక నాయకులు విషయాన్ని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన మంజూరు చేసిన 5లక్షల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులు వేశపోగు రిబ్కాకు మండల పార్టీ అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి మండలంలోని నాయకులు అందరూ వారి స్వగ్రామం వెళ్లి వారి కుటుంబ సభ్యులును పరామర్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ నాయకులు ముక్కు నారాయణ రెడ్డి, డేవిడ్, జార్జీ, సాగర్ ఇంకా పలువురు టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్నవారికి అండగా టీడీపీ


## ప్రమాద బీమా చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే ముత్తుముల




గిద్దలూరు, (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు శాసనసభ్యుడు ముత్తుముల అశోక్ రెడ్డి సభ్యత్వం తీసుకొని ప్రమాదవశాత్తు మరణించిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు ప్రమాద బీమా చెక్కులు అందచేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకొని ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటూ భరోసానిస్తుందని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు కార్యకర్తల సంక్షేమ నిధి నుండి ఒక్కొక్కరికి రూ. 5 లక్షల రూపాయలు అందచేస్తుందని అన్నారు. గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలో టీడీపీ కార్యకర్తలైన ఓబురాయి సురేష్, అనుమల శ్రీనివాసులు సగినాల విజయ్ కుమార్‌లు రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఒక్కొక్క కుటుంబానికి రూ. 5 లక్షల రూపాయల చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, 11వ వార్డు కౌన్సిలర్ లోక్కు రమేష్, యూనిట్ ఇన్చార్జ్ బోయిలపల్లి కిషోర్, ఖాతా రామచంద్రారెడ్డి, బలగాని నరసింహులు, నంద్యాల ఈశ్వరయ్య, సర్పంచులు కర్నాటి రామసుబ్బారెడ్డి, ఆవుల రాజగోపాల్, దూదేకుల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# నిర్విఘ్నంగా సాగుతున్న లక్ష దీపోత్సవం

## పాల్గొన్న మంత్రి పొంగూరు నారాయణ, ఎమ్మెల్యేలు ఇంటూరి, కాకర్ల తదితరులు



నెల్లూరు, (చైతన్యరథం): నగరంలోని వీఆర్సీ మైదానం భక్తి భావంతో ఉప్పొంగింది. ఆధ్యాత్మిక శోభతో పులకించింది. రెండో రోజు సాయంత్రం అత్యంత వైభవంగా కార్తీక మాస లక్ష దీపోత్సవం సాగింది. ప్రధాన వేదికపై ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు తమ నృత్యాలతో సభా ప్రాంగణంలో ఆధ్యాత్మికతను పెంపొందించారు. ముందుగా వీఆర్సీ మైదానానికి చేరుకున్న శ్రీ సౌభాగ్య భువనేశ్వరీ పీఠం పీఠాధిపతులు రామానంద భారతీ స్వామి, పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, వేమిరెడ్డి కోటారెడ్డికి కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్తీక మాస లక్ష దీపోత్సవానికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే కంభంపాటి విజయరామిరెడ్డి తదితరులు పాల్గొని ఆకాశ దీపాన్ని వెలిగించారు.

# చెంచుగూడెంవాసులకు సరుకులు పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న గూడూరి ఎరిక్సన్‌బాబు

యర్రగొండపాలెం, (చైతన్యరథం): రూరల్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ సారథ్యంలో ప్రకాశం జిల్లా, దోర్నాల మండల అటవీ ప్రాంత ఆదివాస గూడెంలో మొంథా తుపాను బాధితుల సహాయార్థం కొర్రప్రోలు గ్రామంలో చెంచులకు సరుకులు పంపిణీ చేసిన యర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, లైట్ ఫర్ బ్లైండ్ సంస్థ ఆర్గనైజర్ స్వర్ణలత, కూటమి నాయకులు పాల్గొని పంపిణీ చేయడం జరిగింది.



# కురవలకిచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్

## టీడీపీతోనే కురబలకు మేలు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



కల్యాణదుర్గం, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీతోనే కురబలకు గుర్తింపు వచ్చిందని, టీడీపీతోనే మేలు జరుగుతుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత అన్నారు. భక్త కనకదాస రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం సందర్భంగా కల్యాణదుర్గంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఏర్పాటు చేసిన 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని మంత్రి నారా లోకేశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవిత మాట్లాడారు. అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు ఆశీస్సులతోనే కురబలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక గుర్తింపు లభించిందన్నారు. తన తండ్రి, మాజీ మంత్రి సంజీవరెడ్డిగారి రామచంద్రారెడ్డిని ఎమ్మెల్యే టిక్కెటిచ్చి, మంత్రిగా చేసిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు కూడా కురబల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఎంపీ పార్థసారథికి కూడా తన తండ్రి మాదిరిగా రాజకీయ ప్రోత్సాహమందిస్తున్నారన్నారు. తనకు కూడా పెనుకొండ టిక్కెట్ ఇవ్వడమేకాకుండా, మంత్రిగా అవకాశమిచ్చారన్నారు. రాయలసీమలో అత్యధిక సంఖ్యలో ఉన్న కురబలకు టీడీపీ అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు.

### ఎన్నికల హామీని నెరవేర్చిన మంత్రి లోకేశ్

భక్త కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా శాశ్వత జీవో ఇస్తానని ఎన్నికల ముందు నిర్వహించిన యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, భక్త కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా శాశ్వత జీవోను జారీచేశారన్నారు. కురబల తరపున ఆయనకు మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు.

### 'ఆదరణ 3.0'లో కురబలకు ప్రాధాన్యం

త్వరలో అమలుచేయనున్న ఆదరణ 3.0 పథకంలో కురబలకు అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఆదరణ 3.0 ద్వారా గొర్రెల సంరక్షణకు ఆధునాతన ఫెన్సింగ్, ఎల్ఈడీ లైట్లు, గొర్రెల ఉన్ని కటింగ్‌కు అధునాత మెషిన్లు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. త్వరలో గుడికట్ల పూజారులకు గౌరవ వేతనంతో పాటు దేవాలయాల నిర్వహణ కూడా నిధులు మంజూరు చేస్తామన్నారు. కురబల సంక్షేమానికి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చితీరుతామన్నారు. ఈ సమావేశంలో మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు, కురబ సామాజిక వర్గీయులు, కూటమి నాయకులు, కార్యర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# టీడీపీతోనే కురవలకు రాజకీయ జన్మ

## హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బీకే పార్థసారథి

కళ్యాణదుర్గం నియోజకవర్గం కళ్యాణదుర్గం పట్టణంలో శ్రీ భక్త కనకదాస జయంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బీకే పార్థసారథి మాట్లాడుతూ 1984వ సంవత్సరం నుండి ఆనాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మొదలుకొని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఈ తరం యువ నేత కాబోయే ముఖ్యమంత్రి నారా లోకేష్ వరకు కురవలకు రాజకీయంగా అత్యంత ప్రాధాన్యమిచ్చారన్నారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించాలని కోరారు. తనకు జిల్లా పరిషత్ చైర్మన్‌గా, రెండు సార్లు శాసనసభ్యుడిగా, రెండుసార్లు పార్లమెంట్ సభ్యునిగా 16 సంవత్సరాలు జిల్లా అధ్యక్షునిగా అవకాశం ఇచ్చి ప్రోత్సహించింది తెలుగుదేశం పార్టీయేనన్నారు. అంతేకాకుండా వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఇంకా ఎక్కువ అసెంబ్లీస్థానాలు కేటాయించి కురవలను ప్రోత్సహించాలని యువ నాయకుడు నారాలోకేష్‌ను కోరుతున్నాన్నారు. కురువలను ఇంత ప్రోత్సహించిన తెలుగుదేశం పార్టీకే ఎప్పుడూ రుణపడి ఉండాలని కోరారు. కురవలు రాజకియంగా ఎదగడానికి తన వంతు కృషి తప్పకుండా చేస్తానని తెలియజేశారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట ఇచ్చిన ప్రకారం గుడి కట్ల పూజారులకు 5000 వేతనం కేటాయిస్తామని మాటకు కట్టుబడి జీవో జారీ చేసినందుకు మరొకసారి కురుమల తరపున మనస్ఫూర్తిగా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు మంత్రివర్యులు పార్లమెంట్ సభ్యులు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లు కురవ సంఘం నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మడకశిర అభివృద్ధికి సహకారం

## స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ హామీ



మడకశిర, (చైతన్యరథం): స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా మడకశిర మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ హామీ ఇచ్చారు. స్వచ్ఛాంధ్ర మిషన్ ద్వారా మున్సిపాలిటీల అభివృద్ధికి సంబంధించిన వివరాలను విస్తృతంగా ప్రచారం నిర్వహించడంలో భాగంగా మడకశిర మున్సిపాలిటీలో పట్టాభి శనివారం పర్యటించారు. పర్యటన సందర్భంగా తన క్యాంపు కార్యాలయానికి వచ్చిన పట్టాభికి మడకశిర శాసనసభ్యుడు టీటీడీ పాలకమండలి సభ్యుడు రాజు ఘన స్వాగతం పలికారు. తదనంతరం మడకశిర పట్టణంలోని 13, 14, 15 వార్డుల్లో ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ జగదీష్, మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు, స్థానిక అధికారులతో పట్టాభి పర్యటించారు. ఆయా ప్రాంతాల్లోని డంపింగ్ యార్డులను ఆయన పరిశీలించారు. 13, 14, 15 వార్డుల్లో కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలతో పట్టాభి మమేకమయ్యారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పారిశుధ్య నిర్వహణ విషయంలో తీసుకుంటున్న చర్యలపై మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పర్యటన పూర్తయిన తర్వాత మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టాభి సమీక్ష సమావేశం నిర్వహించారు. మడకశిర పట్టణంలోని సమస్యలన్నింటిపై చర్చించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుండి మడకశిర మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మడకశిరలోని సమస్యలపై కౌన్సిలర్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ పట్టాభికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, పార్టీ కన్వీనర్లు, మున్సిపల్ అధికారులు, సింగిల్ విండో అధ్యక్షులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# నెల్లూరు జెడ్పీ కొత్త భవనానికి నల్లపరెడ్డి పేరు

నెల్లూరు, (చైతన్యరథం): జెడ్పీ కొత్త భవనానికి నల్లపరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేరు పెట్టే విషయంపై తగిన చర్యలు చేపడతామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటించారు. ఎనిమిదిన్నరేళ్లు జిల్లా పరిషత్ చైర్మన్‌గా, మూడున్నరేళ్లు ఇన్ చార్జి చైర్మన్‌గా చంద్రశేఖర్ రెడ్డి ప్రజలకు సేవలందించారని శనివారం జరిగిన డీఆర్సీ సమావేశంలో సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గుర్తు చేశారు. సోమిరెడ్డి గతంలో పాత జెడ్పీ కార్యాలయానికి చంద్రశేఖర్ రెడ్డి పేరు పెట్టారని, కొత్త భవనానికి కూడా పేరు కొనసాగించాలని కోరారు. చంద్రశేఖర్ రెడ్డి పేరు పెట్టి ఆయనకు సముచిత గౌరవం కల్పించాలని ఎంపీ బీద మస్తాన్ రావు కోరారు. జెడ్పీ సమావేశంలో తీర్మానించి అవసరమైన చర్యలు చేపడతామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రకటించారు. గతంలోనూ జెడ్పీ సమావేశంలో ఈ అంశంపై నిర్ణయం జరిగిందని, త్వరలో జరిగే సమావేశంలో మళ్లీ తీర్మానం చేద్దామని ఎమ్మెల్సీ కళ్యాణ చక్రవర్తి ప్రతిపాదించారు.



# గొప్ప దివ్య క్షేత్రంగా కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి : మంత్రి ఆనం వెల్లడి



కొండ బిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని గొప్ప దివ్య క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. శనివారం సాయంత్రం కావలి శాసనసభ్యులు కృష్ణారెడ్డి తో కలిసి ఆలయంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. రూ 2 కోట్లతో నిర్మించనున్న ధ్యాన మందిరం, రూ. 2 కోట్లతో కళ్యాణ మండపం, 35 లక్షలతో కళ్యాణ కట్ట, 23 లక్షలతో రథశాల, గరుత్మంతుని విగ్రహం ఏర్పాటు మొదలైన రూ. 5.38 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తొలుత ఆలయంలోని వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు. మంత్రికి ఆలయ అర్చకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ చిన్న తిరుపతిగా ప్రసిద్ధి చెందిన ద్వారకా తిరుమల వంటి గొప్ప క్షేత్రంగా కొండ బిట్రగుంట ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. మంత్రిగా స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ఆశీస్సులు తీసుకొని, ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు. దేవాదాయ శాఖ, దాతల నిధులతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఒక్కరోజే 5.38 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. కావలి నియోజకవర్గం లో 73 ఆలయాలకు ధూపదీప నైవేద్యం స్కీం ద్వారా ప్రతి నెల 10,000 అర్చకుని ఖాతాకు జమ చేస్తున్నట్లు చెప్పారు. కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పలు ఆలయాల అభివృద్ధి గురించి చర్చించారని, త్వరలోనే ఆలయాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ప్రైవేటు ఆలయాలను నిర్వాహకులు నిర్మించే సమయంలో ఆగమ శాస్త్రం ప్రకారం వాస్తు నిర్మాణాలు ఉండేలా, ఉత్సవాల సమయంలో ఏర్పాట్లు పర్యవేక్షించేలా దేవాదాయ శాఖకు బాధ్యతలు అప్పగించే ఆలోచన చేస్తున్నట్లు మంత్రి ఆనం స్పష్టం చేశారు. కాశీ బుగ్గ తరహా ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధిని ఒక బాధ్యతగా తీసుకున్నట్లు మంత్రి ఆనం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## చిన్నారులకు న్యూస్‌పేపర్‌లో భోజనం

### మధ్యప్రదేశ్ ప్రభుత్వంపై రాహుల్ ఆగ్రహం

మధ్యప్రదేశ్‌లో కొంతమంది చిన్నారులకు న్యూస్ పేపర్లో మధ్యాహ్న భోజనం వడ్డించినట్లు కనిపిస్తున్న దృశ్యాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. ఇది చూసి తన హృదయం తల్లడిల్లిందన్నారు. ఇంత దయనీయ స్థితిలో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నందుకు అధికార నేతలు సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు.
"మధ్యప్రదేశ్‌లో కొంతమంది చిన్నారులకు మధ్యాహ్న భోజనాన్ని న్యూస్ పేపర్లో వడ్డిస్తున్నట్లు తెలుసుకుని నా హృదయం ముక్కలైంది. ఈ పిల్లలపైనే మన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది. కానీ, వారికి కనీస గౌరవం దక్కడం లేదు. అక్కడ అభివృద్ధి అంతా భ్రమే. వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకొని అధికారంలోకి వస్తున్నారు. ఇటువంటి దుర్భర స్థితిలో పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నందుకు అధికార నేతలు సిగ్గుపడాలి" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. శ్యోపుర్ జిల్లాలోని ఓ పాఠశాలలో ఈ వీడియో తీసినట్లు సమాచారం. ఈ వ్యవహారం కాస్త నెట్టింట వైరల్‌గా మారడంతో ఇన్చార్జ్ ప్రిన్సిపాల్‌పై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలుస్తోంది. స్వయం సహాయక సిబ్బంది సేవలను నిలిపివేశారు. నెటిజన్లు దీన్ని ఖండించారు. మధ్యాహ్న భోజనం అనేది పిల్లల హక్కు అని పేర్కొన్నారు. పోషకాహారం పేరిట అనారోగ్యాన్ని వడ్డిస్తున్నారంటూ విమర్శించారు.

## కశ్మీర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం

### కొనసాగుతున్న ఆపరేషన్ పింపుల్



జమ్మూకశ్మీర్‌లోని కుప్వాడా జిల్లాలో భద్రతా బలగాలు ఆపరేషన్ పింపుల్‌ను నిర్వహిస్తున్నాయి. ఉగ్రవాదులు నక్కి ఉన్నారనే సమాచారం అందుకున్న బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ విషయాన్ని శనివారం భారత సైన్యానికి చెందిన చినార్ కోర్ ఎక్స్ వేదికగా వెల్లడించింది.
"ఉగ్రవాదులు చొరబాటుకు యత్నిస్తున్నారన్న నిఘా సమాచారం ఆధారంగా ఈ నెల 7వ తేదీన కుప్వాడాలో ఆపరేషన్ పింపుల్ చేపట్టాం. ఈ క్రమంలో ఉగ్ర మూకలు విచక్షణారహితంగా కాల్పులకు పాల్పడ్డారు" అని వెల్లడించింది. సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని పేర్కొంది. ఈ వారంలో భద్రతా బలగాలు ఆపరేషన్ ఛత్రును చేపట్టిన సంగతి తెలిసిందే. కిస్తేవాడ్ జిల్లాలో ముగ్గురు ఉగ్రవాదులు దాక్కున్నట్లు సమాచారం అందడంతో ఈ ఆపరేషన్ చేపట్టారు.

# మునిగిపోయేందుకు ముందస్తు ప్రాక్టీసు

## రాహుల్‌పై ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు

బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికార, విపక్ష పార్టీలు పదునైన వ్యాఖ్యలతో విమర్శలు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల చేపలవేట కోసం మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగారు. దానిని ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. బీహార్ చేపలను చూడటానికి పెద్దపెద్దవాళ్లు వస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో మునిగిపోయేందుకు ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. కొన్నిరోజుల క్రితం బెగుసరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి రాహుల్ చేపలు పట్టేందుకు వెళ్లారు. అప్పుడు ఆయన వెంట మాజీ మంత్రి, వికాస్ శీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు, విపక్ష కూటమి డిప్యూటీ సీఎం అభ్యర్థి ముకేశ్ సాహ్నీ కూడా ఉన్నారు. చేపలు పట్టేందుకుగానూ సాహ్నీ నీళ్లలోకి దిగి వలవేశారు. కాసేపటికి రాహుల్ గాంధీ సైతం నీళ్లలో దూకారు. మత్స్యకారులతో కలిసి చేపలు పట్టారు. ఈత కొట్టారు. ఆ సందర్భంగా జాలర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వేట నిషేధిత కాలంలో మత్స్యకారుల కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం, బీమా సదుపాయం, చేపల మార్కెట్ల ఏర్పాటు, మత్స్య సంపద కోసం జలవనరుల పునరుద్ధరణ వంటి హామీలు ఇచ్చారని కాంగ్రెస్ వెల్లడించింది.





### ఓట్లు లాగేందుకు రూ.10వేల లంచం: ప్రియాంక

రూ.10వేలు ఇచ్చి, ఓట్లు కొల్లగొట్టొచ్చని భాజపా భావిస్తోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకాగాంధీ విమర్శించారు. కతిహార్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడారు. "ఒకప్పుడు మహాత్మాగాంధీ చేసిన పోరాటమే కాంగ్రెస్ చేస్తోంది. ప్రధాని మోదీ ప్రభుత్వ రంగ సంస్థలు అన్నింటినీ తన ఇద్దరు కార్పొరేట్ స్నేహితులకే అప్పగిస్తున్నారు. ఆయన కట్టా (నాటు తుపాకీ) వంటి పదాలను ఉపయోగించి, ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు" అంటూ దుయ్యబట్టారు. ఎన్నికల వేళ బిహార్ ముఖ్యమంత్రి మహిళా రోజ్ గార్ యోజనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లోకి డబ్బు జమ చేయడం దాని ఉద్దేశం. మహిళా సాధికారత, స్వయం ఉపాధి కల్పించే దిశగా రూ.7,500 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించారు.

# లాలూ మాదిరిగా కుంభకోణాలు చేయలేం

## విపక్షాలకు అమిత్ షా చురకలు

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ 'సీమాంచల్‌ను చొరబాటుదారుల అడ్డాగా మార్చేందుకు కంకణం కట్టుకున్నారని కేంద్ర మంత్రి అమిత్ షా ఆరోపించారు. పూర్ణియాలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ, ప్రతి అక్రమ వలసదారుడిని గుర్తించి దేశం నుంచి బహిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా తేజస్వీ ఇటీవల చేసిన వ్యాఖ్యలకు బదులిస్తూ ఏడు జన్మలెత్తినా లాలూ మాదిరిగా మోదీ కుంభకోణాలు చేయలేరని చురకలంటించారు.

"బీహార్లో 160 స్థానాల్లో విజయం సాధించి ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే సగం రాష్ట్రం కాంగ్రెస్-ఆర్జేడీ కూటమికి తలుపులు మూసివేసింది. రాహుల్, తేజస్వీలు కలిసి సీమాంచల్ ప్రాంతాన్ని చొరబాటుదారుల అడ్డాగా మార్చేందుకు కంకణం కట్టుకున్నారు. ప్రతి చొరబాటుదారుడిని గుర్తించి, ఎన్నికల జాబితా నుంచి వారి పేర్లను తొలగిస్తాం.



వారి దేశానికి పంపిస్తాం" అని అమిత్ షా పేర్కొన్నారు. రైల్వేలో లాలూ ప్రసాద్ యాదవ్ తీసుకొచ్చిన లాభాలను ప్రధాని మోదీ ఏడు జన్మలెత్తినా తీసుకురాలేరంటూ ఇటీవల తేజస్వీ యాదవ్ చేసిన విమర్శలకు గట్టిగా బదులిచ్చారు. ఏడు జన్మలెత్తినా లాలూ మాదిరిగా మోదీ కుంభకోణాలు చేయలేరంటూ ధ్వజమెత్తారు.

### 'ఓటు చోరీ' ఆరోపణలు నిరాధారం

రాష్ట్రంలో ఓట్ల చోరీ జరిగిందంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేస్తున్న వ్యాఖ్యలు నిరాధారమైనవని రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ ఉద్ఘాటించారు. వాటికి సంబంధించి ఏమైనా ఆధారాలు ఉంటే ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలని సూచించారు. రోహ్‌తాస్ ఎన్నికల ప్రచార సభలో రాజ్నాథ్ సింగ్ ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ పార్టీ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, అందుకే ఆ పార్టీ నేత అలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కులం, మతం పేరుతో కాంగ్రెస్ పార్టీ విభజన రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. సాయుధ బలగాలను రాజకీయాల్లోకి లాగొద్దని ఈ సందర్భంగా రాహుల్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు.

# అర్హులైన ఓటర్లు హక్కును కోల్పోతున్నారు

- ఎన్డీయేపై కేంద్ర మాజీమంత్రి దిగ్విజయ్ సింగ్ ధ్వజం
- క్రమ వలసదారులను ప్రతిపక్షాలు కాపాడుతున్నాయంటూ భాజపా ఆరోపిస్తోంది..

బిహార్ ఎన్నికల వేళ దీన్ని ప్రచారాస్త్రంగా వినియోగిస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీఏ పదేళ్ల పాలనలో 88 వేలమంది చొరబాటుదారులను వెనక్కి పంపినట్లు వెల్లడించారు. కానీ, గత 11 ఏళ్లలో ఎన్డీయే సర్కారు కేవలం 2,400 మందిని మాత్రమే గుర్తించినట్లు విమర్శించారు.

బీహార్ ఎన్నికల్లో చొరబాటుదారుల అంశాన్ని భాజపా  పదేపదే లేవనెత్తుతోంది. కానీ, వాస్తవం ఏంటంటే.. యూపీఏ తన పదేళ్ల పాలనలో 88 వేలమంది అక్రమ వలసదారులను తిప్పిపంపింది. కానీ, భాజపా మాత్రం 11 ఏళ్లలో కేవలం 2,400 మంది చొరబాటుదారులను మాత్రమే గుర్తించింది. యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు గుర్తించిన సంఖ్యలో ఇది మూడు శాతం కూడా లేదు. అయినప్పటికీ భాజపా ఎల్లప్పుడూ ఇదే అంశాన్ని ప్రస్తావిస్తోంది" అని దిగ్విజయ్ విమర్శించారు. 'గతంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండేలా ఎన్నికల సంఘం చూసుకునేది. కానీ, ఇప్పుడు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కింద పౌరసత్వాన్ని నిరూపించుకునే బాధ్యతను ప్రజలపైకి నెట్టేసింది. ఒకవేళ ఎవరైనా తమ పౌరసత్వాన్ని నిరూపించుకోలేకపోతే దాని పర్యవసానం ఏంటి?" అని ప్రశ్నించారు. 2003లో జనన ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, స్కూల్ సర్టిఫికేట్ల వంటివి సరిపోయాయని, ఇప్పుడు 99 శాతం భారతీయుల వద్ద లేని పత్రాలను డిమాండ్ చేస్తున్నారని విమర్శించారు.

"ఓటర్ల జాబితాల్లో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయి. అభ్యర్థులకు ఇచ్చే ఓటర్ లిస్ట్, పోలింగ్ రోజున ప్రిసైడింగ్ అధికారుల వద్ద



ఉండే జాబితాలు భిన్నంగా ఉంటున్నాయి. దీనివల్ల అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోతున్నారు. ఎన్నికలు ప్రకటించిన వెంటనే ఓటర్ల జాబితాను స్తంభింపజేయాలి. తద్వారా ఓటర్లను చేర్చడం, తొలగించడం వంటిని అడ్డుకోవచ్చు" అని దిగ్విజయ్ సింగ్ పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ సహా ఆయా రాష్ట్రాల్లో ఇటీవల 'ఎస్ఐఆర్' ప్రక్రియ ప్రారంభమైన వేళ ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# పని మొదలెట్టిన 'ఫైర్‌వాల్'

## హెచ్1బీ వీసా దుర్వినియోగంలో 175 కేసులు





హెచ్-1బీ వీసా దుర్వినియోగం వల్ల విదేశీ కార్మికులతో ఉద్యోగాలు భర్తీ అవుతున్నాయని అమెరికా ప్రభుత్వం ఆరోపిస్తోంది. అందులో భాగంగా కార్మిక శాఖ సెప్టెంబర్‌లో ప్రాజెక్ట్ ఫైర్‌వాల్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. దానికింద ఈ వీసా అవకతవకలపై దర్యాప్తు ప్రారంభించిన కార్మిక శాఖ.. 175 కేసులు నమోదు చేసింది. ఈమేరకు అమెరికా మీడియా సంస్థ కథనం పేర్కొంది. హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తర్వాతే కార్మికశాఖ ప్రాజెక్ట్ ఫైర్‌వాల్‌ను ప్రారంభించింది. అమెరికన్ యువత స్థానంలో తక్కువ జీతాలకు పనిచేసే విదేశీ కార్మికులతో కంపెనీలు ఉద్యోగాలు భర్తీ చేయకుండా చూడటమే ఈ ప్రాజెక్ట్ ఉద్దేశం. అలాంటి దుర్వినియోగంపై లేబర్ విభాగం ఆడిట్ నిర్వహిస్తోంది.

ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకొని పరిశీలిస్తున్నామని ఆ శాఖ మంత్రి లోరి చావెజ్ వెల్లడించారు. అయితే ఈ దర్యాప్తునకు సంబంధించిన వివరాలను మాత్రం బయట పెట్టలేదు. అధ్యక్షుడి నాయకత్వంలో అధిక నైపుణ్యం కలిగిన ఉద్యోగాలు మొదట అమెరికా కార్మికులకే వెళ్లేలా చూస్తామని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఇటీవల కార్మికశాఖ ఒక వీడియోను రూపొందించిన సంగతి తెలిసిందే. "హెచ్-1బీ వీసా దుర్వినియోగం కారణంగా విదేశీ కార్మికులతో ఉద్యోగాలు భర్తీ అవుతున్నాయి. యువ అమెరికన్ల అమెరికా డ్రీమ్ దొంగతనానికి గురవుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, లేబర్ విభాగం నాయకత్వంలో వీసాను దుర్వినియోగం చేస్తున్న కంపెనీలను జవాబుదారీ చేస్తున్నాం" అని అందులో ప్రస్తావించింది. హెచ్-1బీల్లో 72శాతం భారతీయులకే వెళ్తున్నాయని వీడియోలో భాగంగా ఓ గ్రాఫ్ చూపించిన సంగతి తెలిసిందే.

# ఆ ఒక్క రోజూ.. పనికి ఫుల్‌స్టాప్

## వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌పై నెట్‌ఫ్లిక్స్ రాండోల్ఫ్

వర్క్ బ్యాలెన్స్. చాలామంది బాస్‌లు దీన్ని కొట్టిపారేస్తుంటారు. అదంతా ఉత్తిదేననీ వాదిస్తుంటారు. గడియారం చూసుకుంటూ పనిచేస్తే అనుకున్న లక్ష్యాలు సాధించలేం, పైకెదగలేమంటారు. గడిచిన కొన్నేళ్లుగా ఈ అంశంపై ఎడతెగని చర్చ నడుస్తోంది. ఉద్యోగ జీవితానికి, వ్యక్తిగత జీవితానికి మధ్య సమతూకం ఉండాలనేది ఉద్యోగుల వాదన. వారం చివర పనిచేస్తేనే 'ఫ్యూచర్ ఉంటుంది అంటారు బాస్‌లు. కానీ, గడిచిన 30 ఏళ్లుగా వర్క్ బ్యాలెన్స్కు పెద్దపీట వేస్తున్నారు నెట్‌ఫ్లిక్స్ సహ వ్యవస్థాపకుడు మార్క్ రాండోల్ఫ్. మంగళవారం సాయంత్రం ఐదైతే 'పెనొడౌన్' పాటిస్తున్నారు. ప్రముఖ గ్లోబల్ ఓటీటీ ఫ్లాట్‌ఫాం అయిన నెటిఫ్లెక్స్‌ను స్థాపించిన వారిలో ఒకరైన రాండోల్ఫ్ మూడు దశాబ్దాలుగా ఈ పద్ధతిని పాటిస్తున్నారు. ఎన్ని పనులున్నా సాయంత్రం ఐదు గంటలుకాగానే తన విధులు ముగిస్తానని తన లింక్డిన్ పోస్టులో చెప్పుకొచ్చారు.



ఈ పోస్ట్ పాతదే అయినా ప్రస్తుతం మరోసారి వైరల్ అవుతోంది. తన జీవితమంతా ఎంతో కష్టపడి పనిచేశానని, వర్క్ లైఫ్ బ్యాలెన్స్ కోసం మాత్రం ఆ ఒక్కరోజు తనకు నచ్చినట్టు గడుపుతానంటూ తన పోస్టులో చెప్పుకొచ్చారు. "ప్రతి మంగళవారం సాయంత్రం ఐదు గంటలు కాగానే నా పని ముగిస్తా. గడిచిన 30ఏళ్లుగా ఇదే పద్ధతిని పాటిస్తున్నా.

ఆ రోజు ఎండైనా వానైనా సరే ప్లాన్‌లో ఎలాంటి మార్పు ఉండదు. ఆ రోజు నా స్నేహితుడితో కలిసి సినిమాకో, డిన్నర్‌కో వెళతా. ఏమీ లేకపోతే విండో షాపింగ్ చేస్తా. ఆ రోజు ఎలాంటి కాన్ఫరెన్స్ కాల్స్ పెట్టుకోను. ఎంత పెద్ద చిక్కొచ్చినా 4.55 గంటలకల్లా నా పనిని ముగించుకుంటా" అంటూ రాండోల్ఫ్ చెప్పుకొచ్చారు. మనసు ప్రశాంతంగా ఉంచుకోవడం, దృష్టికోణంలో మార్పు ఉండకూడదన్న ఉద్దేశంతోనే తాను 'సరిపోదా మంగళవారం' రూల్‌ను పాటిస్తున్నానంటూ చెప్పుకొచ్చారు.

సిలికాన్ వ్యాలీలో ఉండే వేరే సీఈఓల్లో చాలా మంది రాండోల్ఫ్ వర్క్‌లైఫ్ ఫిలాసఫీని కొట్టిపారేస్తున్నారు. అంకిత భావంతో పని గంటలతో సంబంధం లేకుండా పనిచేస్తేనే విజయం వరిస్తుందని భావిస్తుంటారు. అదే సమయంలో రాండోల్ఫ్ తరహాలో కుటుంబ బంధాలు, వ్యక్తిగత ఆరోగ్యం కోసం పని జీవితంలో విశ్రాంతి అవసరమని చెప్పే సీఈఓలూ లేకపోలేదు.

# మాలిలో భారతీయుల కిడ్నాప్

## ఐదుగురు వర్కర్ల జాడలేదంటూ ధృవీకరించిన కంపెనీ

మాలిలో ఐదుగురు భారతీయులు కిడ్నాప్‌నకు గురయ్యారు. కోబ్రి ప్రాంతంలో ఈ ఘటన జరిగిందని భద్రతా వర్గాలు పేర్కొన్నట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. విద్యుదీకరణ ప్రాజెక్టులకు సంబంధించి ఆ భారతీయులు స్థానికంగా ఓ కంపెనీలో పనిచేస్తున్నారని మాలి భద్రతా వర్గాలు తెలిపాయి. గురువారం కొందరు దుండగులు ఈ ఉద్యోగులపై అకస్మాత్తుగా దాడులు జరిపారని పేర్కొన్నాయి. అనంతరం ఐదుగురు భారతీయులను అపహరించుకుని వెళ్లిపోయారని తెలిపాయి. ఘటన నేపథ్యంలో ఈ కంపెనీలో పనిచేసే మిగతా భారతీయులను సురక్షిత ప్రాంతానికి తరలించినట్టు అధికారిక వర్గాలు వివరించాయి. ఈ కిడ్నాప్‌ను కంపెనీ ప్రతినిధులు సైతం ధ్రువీకరించారు. అయితే, బాధితుల వివరాలను మాత్రం వెల్లడించలేదు. ఇక, ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ఇప్పటివరకూ ఏ ముఠా ప్రకటన చేయలేదు. 2012నుంచి మాలిలో తిరుగుబాటుతో ఘర్షణలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. ఇక్కడ విదేశీయులను లక్ష్యంగా చేసుకుని కిడ్నాప్‌లు జరగడం సర్వసాధారణంగా మారింది. సెప్టెంబరులో కూడా ముగ్గురు విదేశీయులు ఆపహరణకు గురయ్యారు. కొంత డబ్బు చెల్లించిన అనంతరం గతవారం వారు విడుదలైనట్టు తెలుస్తోంది. ప్రస్తుతం మాలిలో సైనిక పాలన కొనసాగుతుంది. దేశంలో అల్-ఖైదా, ఇస్లామిక్ స్టేట్ గ్రూపులతో సంబంధమున్న దుండగులను కట్టడి చేయడానికి పనిచేస్తున్నామని సైన్యం చెబుతోంది.






# 'వివేక్.. సమ్‌థింగ్ స్పెషల్'

భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి ఒహాయో గవర్నర్ ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యారు. వచ్చే ఏడాది ఈ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో వివేక్‌కు మద్దతుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా పోస్టు పెట్టారు. వివేక్ రామస్వామి సమ్‌థింగ్ స్పెషల్ అంటూ ప్రశంసలు కురిపించారు. 'ద గ్రేట్ ఆఫ్ ఒహాయో గవర్నర్ పదవికి వివేక్ రామస్వామి పోటీ చేస్తున్నారు. నాకు ఆ ప్రాంతం అంటే చాలా ఇష్టం. 2016, 2020, 2024లో నేను పెద్ద విజయం సాధించాను. నాకు వివేక్ బాగా తెలుసు. అధ్యక్ష ఎన్నికల్లో నాతోనే పోటీకి వచ్చాడు. అతడు సమ్‌థింగ్ స్పెషల్. యువకుడైన వివేక్ తెలివైనవాడు. అతడు చాలా మంచివ్యక్తి. అతనికి మన దేశం అంటే చాలా ఇష్టం' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒహాయో తదుపరి గవర్నర్‌గా ఆ ప్రాంత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి వివేక్ కృషి చేస్తారన్నారు. సరిహద్దులను సురక్షితంగా ఉంచడం, వలస నేరాలను ఆపడం, శాంతి భద్రతలను కాపాడటంతో సహా ఎన్నికల సమగ్రతను ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన అవిశ్రాంతంగా పోరాడతారని పేర్కొన్నారు. వివేక్ ఒహాయోలో జన్మించారు. కేరళకు చెందిన ఆయన తల్లిదండ్రులు అమెరికాకు వలస వచ్చారు. హార్వర్డ్‌నుంచి బయోలజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 2024 ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్షుడి రేసులో ట్రంప్‌తో వివేక్ పోటీ పడ్డారు. తర్వాత పోటీని విరమించుకున్నారు. ఈ క్రమంలో ట్రంప్ విజయం కోసం తీవ్రంగా శ్రమించారు.

# భారత్ పర్యటనకు వెళ్తా

## వచ్చే ఏడాదిలో ఉండొచ్చని చెప్పిన ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత పర్యటనకు సిద్ధమవుతున్నారు. వచ్చే ఏడాదిలో ఆయన పర్యటన ఉండే అవకాశం ఉంది. ఈ విషయంపై స్వయంగా సంకేతమిచ్చిన ట్రంప్.. ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. శ్వేతసౌధంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మోదీతో వాణిజ్య చర్చలు చాలా బాగా జరుగుతున్నాయని తెలిపారు. 'రష్యానుంచి చమురు కొనడం భారత్ చాలావరకు మానేసింది. మోదీ నాకు గొప్ప స్నేహితుడు. మా మధ్య చర్చలు జరుగుతున్నాయి. నేను అక్కడికి రావాలని ఆయన కోరుకుంటున్నారు. దాన్ని పరిశీలిస్తున్నాం. నేను వెళ్తాను. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి' అని ట్రంప్ ప్రశంసించారు. ఈ క్రమంలోనే వచ్చే ఏడాది భారత్‌లో పర్యటించాలనే ఆలోచన మీకు ఉందా? అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు.. 'అలా కావొచ్చు. అవును అని బదులిచ్చారు. కాగా.. ట్రంప్ పర్యటనపై వైట్‌హౌస్ ఎలాంటి ప్రకటన చేయలేదు. త్వరలోనే ఆస్ట్రేలియా, జపాన్, అమెరికాలతో భారత్ క్వాడ్ సమావేశం నిర్వహించనుంది. సంబంధిత తేదీలను ఇంకా వెల్లడించలేదు.

# టీ 20 సిరీస్ భారత్ కైవసం

- చివరి మ్యాచ్ వర్షంతో రద్దు
- ఆస్ట్రేలియాలో రికార్డు పదిలం
- వరుసగా టాస్ ఓడినా..

ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంది చివరి మ్యాచ్ వర్షంతో రద్దు కావడంతో భారత్ 2-1తో సిరీస్ గెలిచింది. బ్రిస్బేన్ వేదికగా ఐదో టీ20లో తొలుత ఆసీస్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా ఆట ఆగే సమయానికి 4.5 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 52 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ(23), శుభ్‌మన్ గిల్(29) ఆడినంత సేపు స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. బౌండరీలు బాదుతూ ప్రత్యర్థిని కట్టడి చేశారు. ఐదు ఓవర్లు కూడా పూర్తి కాకుండానే 50 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇంత లోనే పిడుగులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని మ్యాచ్‌ను తాత్కాలికంగా నిలిపేశారు. వర్షం తగ్గే సూచన లేకపోవడంతో ఆఖరి మ్యాచ్‌ను రద్దు చేశారు. దీంతో టీమిండియా 2-1 తేడాతో సిరీస్‌ను సొంతం చేసుకుంది.ఆస్ట్రేలియాను ఆస్ట్రేలియాలో ఓడించడం అంటే మాటలు కాదు. కానీ టీ20ల్లో ఆ జట్టుపై టీమిండియాకు గొప్ప రికార్డే ఉంది. గత 17 ఏళ్లలో టీమిండియా ఆస్ట్రేలియాలో ఒక్కసారి కూడా సిరీస్ కోల్పోలేదు. అదే రికార్డును కొనసాగింది. టీమిండియా ఈ ఆసీస్ టూర్‌లో 8 టాస్‌ల్లో ఏడు



సార్లు టాస్ ఓడింది. వన్డేల్లో శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా మూడు మ్యాచుల్లో టాస్‌లు ఓడిపోయింది. ఐదు టీ20ల్లో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కేవలం ఒక్క మ్యాచ్‌లో మాత్రమే(మూడో టీ20) టాస్ గెలిచాడు. భారత జట్టు గత 12 నెలలు గా ఎక్కువ శాతం టాస్ ఓడిపోతూనే వస్తోంది.

## భారీ రికార్డుకు చేరువలో బుమ్రా

టీమిండియా స్టార్ పేసర్ బుమ్రా ఓ భారీ రికార్డుపై కన్నేశాడు. మరో వికెట్ తీస్తే.. బుమ్రా టీ20ల్లో 100 వికెట్ల మైలురాయిని అందుకుంటాడు. దీంతో అన్ని ఫార్మాట్లలో 100 వికెట్లు పడగొట్టిన ఐదో బౌలర్‌గా బుమ్రా రికార్డు సృష్టించనున్నాడు. ఈ జాబితాలో ఇప్పటివరకు లసిత్ మలింగ, షకిబ్ అల్ హసన్, టిమ్ సౌథీ, షహీన్ అఫ్రిది మాత్రమే ఉన్నారు. మరోవైపు టీమిండియా తరపున టీ20ల్లో వంద వికెట్లు పడగొట్టిన రెండో బౌలర్‌గా బుమ్రా నిలవనున్నాడు. అర్ష్‌దీప్ సింగ్(105) ఇప్పటికే ఈ ఫీట్ అందుకున్నాడు.

**మరో నాలుగు రన్స్ చేస్తే..**

టీమిండియా యువ బ్యాటర్ తిలక్ వర్మ మరో నాలుగు పరుగులు చేస్తే టీ20ల్లో 1000 పరు గులు పూర్తి చేసుకుంటాడు. మరో యువ బ్యాటర్ అభిషేక్ శర్మ 23 పరుగులు చేయడంతో వెయ్యి పరుగుల మైలురాయికి చేరుకుని రికార్డు సృష్టించాడు.



**వంద వికెట్లు తీసిన బౌలర్లు..**

- లసిత్ మలింగ.. టెస్ట్ వికెట్లు(101), వన్డే వికెట్లు (338), టీ20 వికెట్లు(107).
- షకిబ్ అల్ హసన్..టెస్టు వికెట్లు(246), వన్డే వికెట్లు(317), టీ20 వికెట్లు(149).
- టిమ్ సౌథీ.. టెస్టు వికెట్లు(391), వన్డే వికెట్లు (221), టీ20 వికెట్లు(164).
- షహీన్ అఫ్రిది.. టెస్టు వికెట్లు(121), వన్డే వికెట్లు (132), టీ20 వికెట్లు(122).

# అదరగొట్టిన ధ్రువ్ జురెల్

**- సౌతాఫ్రికా ముందు భారీ టార్గెట్**

దక్షిణాఫ్రికాతో భారత-ఎ జట్టు అనధికరిక టెస్టు జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా వికెట్ కీపర్, బ్యాట్ ధ్రువ్ జురెల్ తన కెరీర్ లోనే అత్యుత్తమ ఫామ్‌ను కనబరుస్తున్నాడు. ఈ టెస్టులో జురెల్ సెంచరీ మోత మ్రోగించాడు. తొలి ఇన్నింగ్స్‌లో తన సూపర్ జెంచరీతో జట్టును ఆదుకున్న జురెల్.. ఇప్పుడు రెండో ఇన్నింగ్స్‌లోనూ మరో సెంచరీ చేశాడు. జురెల్ 159 బంతుల్లో 11 ఫోర్ల సాయంతో తన 6వ ఫస్ట్ క్లాస్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. తొలుత హర్ష్ దూబేతో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పిన ధ్రువ్.. ఆ తర్వాత కెప్టెన్ పంత్‌తో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. జురెల్ ఓవరాల్‌గా 169 బంతులు 127 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. ఇండియా-ఎ జట్టు తొలి ఇన్నింగ్స్ 255 పరుగులకు ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో ధ్రువ్ జురెల్ 175 బంతుల్లో 132 పరుగులు చేశాడు. అలానే రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా ఏ జట్టు 382-7 వద్ద డిక్లేర్ చేసింది. సౌతాఫ్రికా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 221 పరుగులకే ఆలౌట్ అయింది. మొత్తం 11 మందిలో ఏకంగా 8 మంది బ్యాటర్లు సెనొక్వనే (0), జుబేర్ హమ్జా (8), బవుమా (0), ఎస్తర్‌హ్యూజెన్ (0), టియాన్ వాన్ (6), కైల్ సిమండ్స్ (5), షెపో మొరెకి (4 నాటౌట్), ఒకులె సెలె (0)లను భారత సీమర్లు సింగిల్ డిజిట్‌కే కట్టడి చేశారు. భారత పేస్ త్రయం ప్రసిద్ధకృష్ణ (3/35), ఆకాశ్ దీప్ (2/28), సిరాజ్ (2/61) నిప్పులు చెరిగారు. దీంతో భారత్ రెండో ఇన్నింగ్స్‌లో కలిపి సఫారీల ముందు 416 పరుగుల టార్గెట్‌ను ఉంచింది. ప్రస్తుతం సౌతాఫ్రికా 10 ఓవర్లలో వికెట్ కూడా కోల్పోకుండా 25 పరుగల వద్ద ఉంది. విజయానికి 392 పరుగులు కావాలి.



# హాంకాంగ్ సిక్సెస్‌లో భారత్ ఓటమి

- టోర్నీ నుంచి అవుట్
- పూల్ సీలో కువైట్ గెలుపు



హాంకాంగ్ ఇంటర్నేషనల్ సిక్సెస్ టోర్నీలో భారత్‌కు షాక్ తగిలింది. పూల్-సిలో కువైట్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 27 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. కువైట్ కెప్టెన్ యాసిన్ పటేల్‌ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన కువైట్.. నిర్ణీత 6 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసింది. 107 పరుగుల లక్ష్యఛేదనలో భారత్.. 79/6కి పరిమి తమైంది. అభిమన్యు మిథున్ (26బీ 9 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు) టాప్ స్కోరర్. షాబాజ్ నదీమ్ (19: 8 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సులు), ప్రియాంక్ పంచాల్ (17, 10 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) పరుగులు చేశారు. రాబిన్ ఉతప్ప డకౌట్ కాగా.. దినేశ్ కార్తిక్ (8), స్టువర్ట్ బిన్నీ (2) నిరాశపర్చారు. కువైట్ బౌలర్లలో యాసిన్ పటేల్ 3, బిలాల్ తాహిర్, అద్నాన్ ఇద్రీస్ చెరో వికెట్ పడగొట్టారు. కువైట్ బ్యాటర్లలో కెప్టెన్ యాసిన్ పటేల్ (58: 14 బంతుల్లో 2 ఫోర్లు, 8 సిక్స్‌లు) మెరుపులు మెరిపించాడు. బిలాల్ తాహిర్ (25: 9 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. అద్నాన్ ఇద్రీస్ (6), రవి సందరువాన్ (7), మహ్మద్ షఫీక్ (9) పరుగులు చేశారు. భారత బౌలర్లలో అభిమన్యు మిథున్ 2, స్టువర్ట్ బిన్ని, షాబాజ్ నదీమ్, దినేశ్ కార్తీక్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

**టోర్నీ నుంచి భారత్ ఔట్...**

ఈ మ్యాచ్‌లో భారీ ఓటమి చవిచూసిన భారత్.. టోర్నీ నుంచి నిష్క్రమించింది. పూల్-సీలోని మిగతా జట్లు కువైట్, పాకిస్థాన్ తదుపరి రౌండ్‌కు అర్హత సాధించాయి. పాక్ తో జరిగిన మ్యాచ్లో టీమిండియా గెలిచింది. మిగతా రెండు జట్లు కూడా ఒక్కో విజయంతో రెండేసి పాయింట్లు సాధించగా.. కువైట్ చేతిలో ఓటమితో భారత్ నెట్ రన్‌రేట్ భారీగా పడిపోయింది. దీంతో కువైట్, పాక్ వేశాయి.

## సిరీస్ పాక్ కైవసం

ఫైసలాబాద్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో వన్డేలో 7 వికెట్ల తేడాతో పాకిస్తాన్ ఘన విజయం సాధించి మూడు వన్డేల సిరీస్‌ను 2-1 తేడాతో పాక్ సొంతం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 37.5 ఓవర్లలో కేవలం 143 పరుగులకే ఆలౌటైంది. పాక్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ 27 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు తీశాడు. 144 పరుగుల టార్గెట్‌తో బ్యాటింగ్‌కు దిగిన పాక్ కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి 25.1 ఓవర్లలో ఛేధించింది. పాక్ ఓపెనర్ సైమ్ అయూబ్(77) టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

# వారి వల్లే నేను చెలరేగుతున్నాను

ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్‌లోని గబ్బా స్టేడియం వేదికగా ఆస్ట్రేలియా, భారత్ మధ్య శనివారం జరిగిన ఆఖరి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. దీంతో ఈ సిరీస్‌ను టీమిండియా 2-1తో కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో అద్భుతంగా రాణించిన, విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ(163) ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా మాట్లాడిన అభిషేక్ శర్మ.. తన ప్రదర్శనపై సంతోషం వ్యక్తం చేశాడు. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు అభిషేక్ ధన్యవాదాలు తెలిపాడు. వారి సహకారంతోనే తాను దూకుడుగా ఆడగలుగుతున్నానని చెప్పాడు. నేను ఈ సిరీస్ కోసం చాలాకాలం ఎదురు చూశాను. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్తున్నామని తెలిసినప్పుడే నేను ఎంతో సంతోషించాను. ఆస్ట్రే లియా పిచ్‌లు బ్యాటింగ్‌కు చాలా అనుకూలంగా ఉంటాయని తెలుసు. ఈ సిరీస్ మధ్యలో కూడా నాకు ఇదే అభిప్రాయం కలిగింది. మేం ఇంకా భారీ టార్గెట్లను నమోదు చేయాగలమనిపించింది. హాజెల్ వుడ్ వంటి బౌలర్ ఉండటం ఆసీస్‌కు మాత్రమే కాదు.. ఏ జట్టుకైనా అనుకూలమే. అతను అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అతని బౌలింగ్ ను నేను ఎంతో ఎంజాయ్ చేశాను. హాజెల్‌వుడ్ ప్రపంచ అత్యుత్తమ బౌలర్లలో ఒకరు. మంచి క్రికెట్ ఆడాలన్నా.. భవిష్యత్తులో మెరుగ్గా రాణించాలన్నా ఇలాంటి వరల్డ్ క్లాస్ బౌలర్లను ఎదుర్కోవాలి. జట్టు కోసం బాగా ఆడాలంటే ఇలాంటి కఠినమైన బౌలర్లను ఎదుర్కోవాలి. ఇక మా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్, కోచ్ గౌతమ్ గంభీర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. నన్ను నచ్చినట్లు ఆడమనే స్వేచ్ఛ ఇచ్చారు. ఒక బ్యాటర్‌గా 20, 30 పరుగులే చేయడం సరికాదు. కానీ, జట్టుకు గట్టి పునాది సెట్ చేయాలనే బాధ్యతను వారు నాకు ఇచ్చారు. అందుకోసం



నేను నెట్స్‌లో, ఆఫ్ సీజన్‌లో బాగా ప్రాక్టీస్ చేశాను. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఆ టోర్నీ ఆడటం నా కల. నా దేశానికి ప్రపంచకప్ అందివ్వాలనుకున్నాను. ఈ సిరీస్‌లో అభిషేక్ శర్మ 16, 68, 25, 28, 23 నాటౌట్ వరుసగా రాణించాడు. తక్కువ బంతుల్లో 1000 పరుగులు సాధించిన ఎడమ చేతివాటం తొలి ప్లేయర్‌గా అభిషేక్ రికార్డు సృష్టించాడు.

## సామరస్యంగా పరిష్కరించుకుంటాం


**ఆసియా కప్ ట్రోఫీ వివాదంపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ కీలక వ్యాఖ్యలు**



ఆసియా కప్ ట్రోఫీ వివాదం ఏ మలుపు తిరుగుతుంది. అసలు భారత్‌కు ఆ ట్రోఫీ చేరుతుందా లేదా? అనే సందేహాలు ప్రతి ఒక్క క్రికెట్ అభిమాని మదిలో ఉన్నాయి. అయితే తాజాగా ఈ ట్రోఫీ వివాదంపై బీసీసీ కార్యదర్శి దేవజిత్ సైకియా కీలక వ్యాఖ్యలు చేశారు. ఆసియా కప్ ట్రోఫీ వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకోవాలని బీసీసీఐ, పీసీబీ చీఫ్ నఖ్వీ.. ఒక అభిప్రాయానికి వచ్చారని ఆయన తెలిపారు. దుబాయ్‌లో ఐసీసీ సమావేశం సందర్భంగా నఖ్వీతో జరిగిన చర్చలు విజయవంతమయ్యాయని, వివాద పరిష్కారానికి ఇరు పక్షాలూ సానుకూలంగా ఉన్నాయని ఆయన వెల్లడించారు. మొత్తంగా ఆసియా కప్ ట్రోఫీ వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకుంటామని సైకియా స్పష్టం చేశారు.

# ఇంట్రో ఇచ్చిన మార్క్

కన్నడ స్టార్ హీరోస్‌లో మన తెలుగు ఆడియెన్స్‌లో ఎప్పుడో ముద్ర వేసుకున్న టాలెంటెడ్ హీరో కిచ్చా సుదీప్. సుదీప్‌నుంచి ఈ మధ్యకాలంలో సాలిడ్ యాక్షన్ డ్రామాలు వస్తున్నాయి. మరి గత ఏడాదిలోనే మ్యాక్స్ అనే సినిమా యాక్షన్ సినిమా లవర్స్‌కి మంచి ట్రీట్ ఇచ్చింది. ఇక ఆ సినిమా తర్వాత తాను చేస్తున్న ప్రాజెక్టే "మార్క్". ఈ సినిమానుంచి లేటెస్ట్‌గా టీజర్ ఒకటి మార్క్ ఇంట్రోగా వచ్చింది. ఈ టీజర్ మాత్రం లోకేష్ కనగరాజ్ స్టైల్ యాక్షన్ ఎంటర్టైనర్‌లా కనిపిస్తుంది. సుదీప్‌ని మంచి స్టైలిష్ యాక్షన్‌లో చూపిస్తూ మాస్ ఆడియెన్స్‌కి, తన ఫ్యాన్స్‌కి ట్రీట్ ఇచ్చేలా దర్శకుడు విజయ్ కార్తికేయ డిజైన్ చేశాడు. అలాగే ఇంట్రోలో అజనీష్ లోకనాథ్ ఇచ్చిన స్కోర్ సీన్స్‌ని మరింత ఎలివేట్ చేసింది. ఈ ఇంట్రో చూస్తే.. మరోసారి సుదీప్ సాలిడ్ యాక్షన్ ఫ్లిక్‌తో రాబోతున్నాడనే చెప్పాలి. ఈ చిత్రానికి రిలీజ్ డేట్ అనౌన్స్ కావాల్సి ఉంది.




# ఓటీటీకి కె-ర్యాంప్



కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా ప్రధాన పాత్రల్లో నటించిన కె- ర్యాంప్.. మాస్ ఆడియన్స్‌కు వినోదాన్ని పంచింది. ఇందులోని కొన్ని సన్నివేశాలు సోషల్ మీడియాలో ట్రెండ్ సృష్టించాయి. దీంతో ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడొస్తుందా అని అభిమానులు ఎదురుచూశారు. తాజాగా ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ ఓటీటీ తేదీని ఆహా ప్రకటించింది. నవంబర్ 15నుంచి ఆహా వేదికగా స్ట్రీమింగ్ కానున్నట్టు అధికారికంగా వెల్లడించింది. జైన్స్ నాని దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నరేష్ వీకే, సాయికుమార్, కామ్నా జెఠ్మలాని కీలక పాత్రల్లో నటించారు.

కథేంటంటే: ధనవంతుడి కుటుంబంలో పుట్టి పెరిగిన కుర్రాడు కుమార్ అబ్బవరం (కిరణ్ అబ్బవరం). తండ్రి (సాయికుమార్) గారాబంతో చదువుని నిర్లక్ష్యం చేస్తూ, స్నేహితులతో కలిసి బలాదూర్ తిరుగుతుంటాడు. అతన్ని దారిలో పెట్టాలని పండితుడి సలహాతో కేరళలోని ఓ కళాశాలలో చేర్చుతాడు తండ్రి. అక్కడికి వెళ్లిన కుమార్ తన మామ (నరేశ్)తో స్నేహంగా ఉంటూ, ఎప్పట్లాగే అల్లరిచిల్లరిగా గడుపుతుంటాడు. బాగా మద్యం తాగి ఊపిరాడక ఇబ్బంది పడుతున్న ఓ సందర్భంలో కుమార్‌ని చూసిన మెర్సీ జాయ్ (యుక్తి తరేజా) ఊపిరి పోసి, ఆ ప్రమాదం నుంచి గట్టెక్కిస్తుంది.

తీరా మెర్సీ జాయ్ కళాశాలలో తన సహాధ్యాయిని అని తెలుస్తుంది. అలా తొలి చూపులోనే ప్రేమలో పడిపోయిన కుమార్ ఆమెతోనే జీవితం అనుకుంటాడు. అయితే మెర్సీని ఎప్పట్నుంచో ఓ సమస్య వేధిస్తుంటుంది. ఆ సమస్య గురించి కుమార్‌కి ఎప్పుడు తెలిసొచ్చింది? అది తెలిశాక కూడా ఆమెని అంతే ప్రేమించాడా? లేక ఆమెకి దూరమయ్యాడా? ఒకరివల్ల మరొకరి జీవితంలో ఎలాంటి మార్పులు వచ్చాయనేదే మిగతా కథ.

# అదే నా జీవితానికి మలుపు!



విభిన్న కథలు ఎంపిక చేసుకుంటూ, వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపుతెచ్చుకున్నారు నవాజుద్దీన్ సిద్ధిఖీ. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకున్నారు. అవకాశాలు రాలేదని.. నటించిన సినిమాలు ఆడలేదని ఎంతో కుంగుబాటుకు గురైనట్టు తెలిపారు. "2012కు ముందువరకూ ఎన్నో సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. అవి చేతికి అందినట్టే అంది తెరకెక్కకుండానే ఆగిపోయాయి. నా జీవితమంతా ఇలానే ఉంటుందనకున్నాను. ఏదీ సాధించలేనని అనుకున్నాను. నన్ను ఎంపిక చేసి.. నా స్థానంలో మరొకరిని తీసుకున్నారు. ఆ సమయంలో నా ఆర్థిక పరిస్థితి కూడా దారుణంగా మారింది. దీంతో ఆత్మవిశ్వాసం కోల్పోయాను. దురదృష్టం వెంటాడుతోందని అనుకునేవాడిని. దాదాపు ఎనిమిదేళ్లు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నాను. మరోవైపు అదే సమయంలో నా స్నేహితులు ముగ్గురు చనిపోయారు. ఒకరు ప్రమాదంలో,మరొకరు అనారోగ్యం కారణంగా, ఇంకొకరు ఆత్మహత్య చేసుకొని మృతిచెందారు. వాళ్లు నా ప్రాణ స్నేహితులు కావడంతో వాళ్లులేని జీవితం మరింత కష్టతరంగా మారింది. బలహీనంగా, సన్నగా మారిపోయా. జుట్టుకూడా ఊడిపోయింది. ఒకసారి రైలులో ప్రయాణించే సమయంలో అందులోనుంచి దూకేయాలని నిర్ణయించుకున్నాను. డోర్ దగ్గర నిల్చొని ఒక్క అడుగు ముందుకు వేసేద్దామా అనుకున్నా. తర్వాత నాకు నేనే ఆలోచించుకున్నా. జీవితాన్ని మధ్యలో ముగించకూడదు. అది తప్పు అని తెలుసుకొని ధైర్యంగా ముందుకుసాగాలని ఆత్మహత్య ఆలోచన నుంచి బయటకు వచ్చాను. సినిమాలు ఆదరణ సొంతం చేసుకోకపోయినా.. నటించడం ఆపేయకూడదని అనుకున్నాను. అవసరమైతే వీధుల్లో నాటకాలు వేసుకొని జీవితం కొనసాగిద్దామని భావించా. 2012లో వచ్చిన మూడు సినిమాలు నా జీవితాన్ని మార్చేశాయి. గ్యాంగ్స్ ఆఫ్ వాసేపూర్, కహానీ, తలాష్ విడుదలై హిట్‌గా నిలిచాయి. తర్వాత వెనక్కి తిరిగి చూడాల్సిన పరిస్థితి రాలేదు" అని నవాజుద్దీన్ సిద్ధిఖీ తెలిపారు. జీవితంలో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా పట్టుదలతో ముందుకుసాగితే ఎప్పటికైనా విజయం సాధిస్తామన్నారు. తాజాగా నవాజుద్దీన్ 'థామా'లో యక్షాసన్ పాత్రలో ఆకట్టుకున్న విషయం తెలిసిందే.

# 'చక్దా ఎక్స్‌ప్రెస్'పై మళ్లీ చర్చ..



మహిళల వన్డే ప్రపంచ కప్‌ను టీమ్ ఇండియా సగర్వంగా సొంతం చేసుకొని చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో అనుష్క శర్మ నటించిన 'చక్దా ఎక్స్‌ప్రెస్' మరోసారి చర్చనీయాంశమవుతోంది. అనుష్క శర్మ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా షూటింగ్ ఏడేళ్ల క్రితం పూర్తయినా ఇప్పటివరకూ విడుదలకు నోచుకోలేదు. అయితే, ఇటీవల భారత మహిళా జట్టు ప్రపంచ కప్ సాధించిన నేపథ్యంలో ఈ సినిమా విడుదల చేయాలని అభిమానులు పోస్టులు పెట్టడంతో.. నిర్మాతలు దీన్ని రిలీజ్ చేయాలని భావిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా విడుదల కోసం నెట్‌ఫ్లిక్స్‌లో చిత్రబృందం చర్చలు కూడా జరిపినట్టు తెలుస్తోంది. 'చక్దా ఎక్స్‌ప్రెస్' కోసం అనుకున్న దానికంటే బడ్జెట్ ఎక్కువవడంతో అభిప్రాయ భేదాలు వచ్చి సినిమా విడుదల ఆగిపోయిందని ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే వన్డే ప్రపంచకప్‌ను భారత అమ్మాయిలు గెలుచుకున్న నేపథ్యంలో దీన్ని ఇప్పుడు విడుదల చేస్తే ఆదరణ సొంతమవుతుందని చిత్రబృందం భావించినట్టు సమాచారం. ఈ నెలలోనే దీనిపై తుదినిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. భారత దిగ్గజ మహిళా క్రికెటర్ ఝులన్ గోస్వామి జీవితం ఆధారంగా.. అనుష్కశర్మ ప్రధాన పాత్రధారిగా 'చక్దా ఎక్స్‌ప్రెస్' రూపొందింది. ఈ చిత్రానికి ప్రొసితాయ్ దర్శకత్వం వహించగా, కర్నేష్ శర్మ నిర్మాతగా వ్యవహరించారు. హర్మన్ ప్రీత్ కౌర్ సేన ప్రపంచకప్ గెలిచినప్పుడు ఈ సినిమాను విడుదల చేయాలని కోరుతూ అభిమానులు పోస్టు పెట్టిన విషయం తెలిసిందే.

# విజయ్‌ని పెళ్లి చేసుకుంటా



తనకోసం యుద్ధం చేసే జీవిత భాగస్వామి కావాలని నటి రష్మిక తాజాగా ఓ చిట్‌చాట్‌లో తెలిపారు. వరుస సినిమాలు, విజయ్ దేవరకొండతో నిశ్చితార్థం వార్తలతో గత కొన్ని రోజులుగా నిత్యం రష్మిక ట్రెండింగ్‌లో ఉంటోన్న విషయం తెలిసిందే. తాజాగా ఒక యూట్యూబ్ ఛానల్ చిట్‌చాట్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర సమాధానం చెప్పారు. తన భాగస్వామి ఎలా ఉండాలని కోరుకుంటున్నారో చెప్పాలని ఒక అభిమాని కోరగా రష్మిక నవ్వుతూ దానికి సమాధానమిచ్చారు. "ప్రపంచం మొత్తం తనకు వ్యతిరేకంగా ఉన్నా కూడా తన కోసం నిలబడే జీవిత భాగస్వామి కోసం వెతుకుతున్నా" అంటూ వివరించారు. "నిజాయితీగా చెప్పాలంటే నన్ను లోతుగా అర్థం చేసుకునే వ్యక్తి, ప్రతి విషయాన్ని నావైపునుంచి ఆలోచిస్తూ అర్థం చేసుకోవాలి. అన్ని పరిస్థితులను ఎదుర్కొనే వ్యక్తి.. ఎలాంటి దాన్నైనా అర్థం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తిని నేను కోరుకుంటున్నాను. మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి, నాకోసం యుద్ధం చేయగల వ్యక్తి కావాలి. అలాంటి భాగస్వామి కోసం నేను ఎంత దూరమైనా వెళ్తాను. యుద్ధంలో తూటాకైనా ఎదురెళ్తా" అని రష్మిక తెలిపారు. ఒకవేళ మీరు డేట్ చేస్తే ఎవరితో చేస్తారు? పెళ్లి చేసుకుంటే ఎవరిని చేసుకుంటారు? అని మరో అభిమాని అడగ్గా.. "డేట్ చేస్తే యానిమేషన్ క్యారెక్టర్ నరుటోతో చేస్తా. ఎందుకంటే నాకు నరుటో పాత్ర చాలా ఇష్టం. పెళ్లి చేసుకుంటే విజయ్‌ని చేసుకుంటా" అని చెప్పారు. ఈ సమాధానంతో ఆడియన్స్ అందరూ పెద్దగా అరుస్తూ కంగ్రాట్స్ చెప్పారు. రష్మిక థాంక్స్ చెప్పారు.

అక్టోబర్ 3న రష్మిక, విజయ్ నిశ్చితార్థం జరిగినట్టు వార్తలు వచ్చాయి. ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించనప్పటికీ ఈమధ్య పలు ఇంటర్వ్యూల్లో రష్మిక పరోక్షంగా స్పందించారు. 'నా ఎంగేజ్మెంట్ విషయంలో మీరు ఏం అనుకుంటున్నారో అదే నిజం. సమయం వచ్చినప్పుడు వెల్లడిస్తా' అని అన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో వీరి పెళ్లి జరగనున్నట్టు టాక్ వినిపిస్తోంది.

## బీ రెడీ ఫర్.. తాండవం!

భక్తి గర్జనకు సిద్ధం కావాలంటూ పిలుపునిచ్చింది 'అఖండ 2: తాండవం' బృందం. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్న సినిమా ప్రచార కార్యక్రమాలు ఇప్పటికే ఊపందుకున్నాయి. ఈనెల 14న టైటిల్ గీతాన్ని విడుదల చేయనున్నారు. భక్తి భావనని కలిగించే కీర్తనలతో సాగే పాట ప్రోమోని తాజాగా విడుదల చేసింది చిత్రబృందం. అందులో బాలకృష్ణ ఒక



చేత్తో ఢమరుకం,మరొక చేత్తో త్రిశూలం చేతపట్టి చేసిన సందడి ఆసక్తిని పెంచుతోంది. విజయవంతమైన 'అఖండ' చిత్రానికి కొనసాగింపుగా బాలకృష్ణ–బోయపాటి శ్రీను కలయికలో రూపొందుతున్న చిత్రమే 'అఖండ 2:తాండవం'. సంయుక్త కథానాయిక. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు. తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు.